ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
శనివారం 27 జనవరి 2024

- ప్రగతి దిశగా పల్నాడు
- సమష్టి కృషితో జిల్లా సర్వతోముఖాభివృద్ధి
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ శివశంకర్ పిలుపు
- అట్టహాసంగా రిపబ్లిక్ డే వేడుకలు
- ఉత్తమ అధికారులు.. ఉద్యోగులకు అవార్డులు
- ఆకట్టుకున్న శకటాలు
- అలరించిన విద్యార్థుల నృత్యాలు


జాతీయ పతాకం ఆవిష్కరించి ప్రసంగిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవి శంకర్‌రెడ్డి



# అభివృద్ధిలో.. అగ్రగామి


ప్రథమ బహుమతి పొందిన వ్యవసాయ శాఖ శకటం


విద్యార్థుల పిరమిడ్ విన్యాసం

జిల్లావ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. వాడ వాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. అంతటా దేశభక్తి ఉప్పొంగింది. జాతీయతా భావం వెల్లివిరిసింది. నరసరావు పేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ శివశంకర్ లోతేటి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలసికట్టుగా ముందుకు సాగి మరింత ప్రగతిని సాధిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అవార్డులు అందించారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సమష్టి కృషితో జిల్లా సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనిస్తోందని, ప్రగతిని మరింత సమర్థంగా ముందుకు నడిపించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి స్పష్టం చేశారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసరావు పేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి వదనం చేశారు. పోలీసు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన గణతంత్ర దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహాత్మాగాంధీ, సమరయోధులకు నివాళులర్పించారు. ఎందరో మేధావుల కృషి వల్ల భారత రాజ్యాంగం రూపొందించబడి, 1950 జనవరి 26 తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా ఏర్పడిందన్నారు. రాజ్యాంగ రూపకర్తలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్మరించుకొని నివాళులర్పించడం అందరి కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం ఇతర ప్రాధాన్యత రంగాల్లో పలు మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రభుత్వం అందిస్తోందని, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లోనూ జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదామని కలెక్టర్ శివశంకర్ పిలుపునిచ్చారు.


అంధ క్రికెట్ క్రీడాకారుడు, అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డిని సత్కరిస్తున్న కలెక్టర్ శివ శంకర్, ఎస్పీ వై రవి శంకర్‌రెడ్డి

రూ.735.87 కోట్ల వ్యయంతో పేదలకు 40,882 గృహాలను నిర్మిస్తున్నట్టు చెప్పారు. పట్టణాల్లో 6,858 టిడ్కో గృహాలకు రిజిస్ట్రేషన్ పూర్తయింది. నాడు నేడు పథకం ఫేజ్-2 కింద రూ.306.95 కోట్లతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి రూ.340.26 కోట్ల వ్యయం అంచనాతో పరిపాలన అనుమతి లభించింది. తాగునీటి సరఫరా సమస్యలకు శాశ్వత పరిష్కారంలో భాగంగా వాటర్‌గ్రిడ్ పథకానికి రూ.1,200 కోట్లు నిధులు మంజూరయ్యాయి. జలజీవన్ మిషన్ పథకం కింద రూ.508.16 కోట్ల వ్యయంతో చేపట్టిన పనుల్లో 209 పనులు పూర్తయ్యాయి. రూ.550



కోట్ల వ్యయంతో పిడుగురాళ్ళ మండలం కామేపల్లిలో చేపట్టిన వైద్య కళాశాలల పనులు పురోగతిలో ఉన్నాయి. వైఎస్ఆర్ జలకళ కింద 1,193 బోర్‌వెల్స్ నిర్మాణం పూర్తయింది. విద్యాదీవెన పథకం కింద 1.71 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు రూ.389.28 కోట్లు జమ చేయడమైనది. 13 జాబ్ మేళాల ద్వారా 2,483 మంది నిరుద్యోగ యువతకు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధికి మంత్రులు, ప్రజాప్రతినిధులు తగు సలహాలు అందిస్తున్నారని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## త్రివర్ణ శోభ

- రెపరెపలాడిన మువ్వవన్నెల జెండా
- ఏఎంజీ విద్యార్థుల ప్రదర్శనకు ప్రథమ బహుమతి

డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథ కాలపై వివిధ జిల్లా శాఖల శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వ్యవసాయ, వైద్య ఆరోగ్య, గ్రామ వార్డు సచివాలయ, పశుసంవర్ధక, ఆర్‌డబ్ల్యూఎస్, పౌర సరఫరాలు, మత్స్యశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, గృహ నిర్మాణ, పరిశ్రమల శాఖ, పంచాయతీరాజ్, విద్యాశాఖల శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. శకటాల ప్రదర్శనలో విద్యాశాఖకు ప్రథమ, వ్యవసాయ శాఖకు ద్వితీయ, గృహ నిర్మాణ శాఖకు తృతీయ బహుమతి లభించింది. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. చిలకలూరిపేట ఏఎంజీ, వినుకొండ గీతాంజలి, రావిపాడు ఆక్స్‌ఫర్డ్, నరసరావుపేట సెయింట్ జోసఫ్, లింగంగుంట్ల శంకరభారతీపురం స్కూల్ విద్యార్థుల నృత్య ప్రద ర్శనలు ఆకట్టుకున్నాయి. ఏఎంజీ విద్యార్థుల తల్లీ భారతి వందన నృత్యానికి ప్రథమ బహుమతి లభించింది. ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల జడ కోలాటానికి ద్వితీయ, శంకరభారతిపురం విద్యార్థుల పల్నాడు పాట నృత్యానికి తృతీయ బహుమతి లభించింది. వివిధ శాఖల స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. త్రివర్ణ బెలూన్లను కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు బి.వెంకటలక్ష్మి, సయ్యద్ జనాబ్ బేగంలను జేసీ శ్యాంప్రసాద్ ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి ఉత్తమ సేవ పురస్కారాలు లభించిన పోలీసు శాఖలోని పల్లపు రాజు, వి.శంకరరావు, జీవీఎస్ఆర్ ఆంజనేయు లను సత్కరించారు. అంధ క్రికెట్ క్రీడాకా రుడు, అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ కుమార్‌రెడ్డిని కలెక్టర్ శివ శంకర్, ఎస్పీ వై.రవి శంకర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.

### ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. జేసీ శ్యాంప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, డీఆర్‌వో వినాయకం, ఆర్డీవోలు శేషిరెడ్డి, జీవీ రమణారెడ్డి, బీఎల్ఎన్ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు కె.శ్రీరా ములు, డి.నాగజ్యోతి, ఐ.మురళి, ఎన్‌వీ శ్రీనివాస రావు, ఎస్.పద్మశ్రీ, యు.నాగశ్రీనివాస్, కె.శామ్యూ ల్, టీ.సత్యనారాయణరెడ్డి, ఎస్.సంజీవరావు, బీజే బెన్ని, ఎన్.రామచంద్రరావు, ఎస్.వేణుగోపా లరావు, సీహెచ్ ఆంజనేయులు, జి.ధనలక్ష్మి, డాక్టర్ బీవీ రంగారావు, డాక్టర్ వి.శోభారాణి, వి.నాగిణి, జి.శ్రీనివాసరావు, ఎం.వెంకటరెడ్డి, జి.జోసఫ్ కుమార్ 80 మంది జిల్లా అధికారులు, 273 మంది వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ శివశంకర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు

## సర్వజనులకు క్రీస్తు ఆశీస్సులు

- జె.శామ్యూల్ కిరణ్
- 86వ బైబిల్ మిషన్ మహోత్సవాలు ప్రారంభం
- అన్ని తరలివచ్చిన భక్తులు

పెదకాకాని, జనవరి 26: ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ.. సకల జనులకు ఏసుక్రీస్తు ప్రభువు ఆశీర్వాదం లభించాలని ఏకైక లక్ష్యంతో బైబిల్ మిషన్ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్ తెలిపారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల సువిశాల ప్రాంగణంలో బైబిల్ మిషన్ మహోత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలైన ప్రేమ, శాంతి, కరుణ, తదితర ఉత్తమ గుణాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. ఈ మహోత్స వాలను ఇదే ప్రాంతంలో 1995 నుంచి దేవుని మహిమగా నిర్వహిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కేరళ, కర్నాటక, బీహార్, పశ్చిమ బెంగాల్, ఛత్తీష్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి లక్షలమంది భక్తులు మహోత్స వాలకు హాజరయ్యారు. తొలి రోజు శుక్రవారం బైబిల్ మిషన్ ఉపాధ్యక్షులు పి.జాన్ దేవదాస్, కార్యదర్శి కె.ప్రశాంత్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ డి.సుధాకర్, జె.ఆగమనరావు, ఎం.రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు సమావేశం వద్దకు చేరుకున్నారు. జె.వినోద్ కుమార్, డి.శామ్యూల్ కిరణ్, డి.సుధాకర్, కె.బాబు దేవదాస్, షాలోమ్ శరత్ తదితరులు వాక్యోపదేశం చేశారు. భక్తి గీతాలను చెన్నై, న్యూ గుంటూరు సంగీత బృందం ఆలపించారు. భక్తు లకు భోజన ఏర్పాట్లను చేశారు.



బైబిల్ మిషన్ మహోత్సవాల్లో వాక్యోపదేశం చేస్తున్న పాస్టర్లు, హాజరైన భక్తులు

## ఆర్టీసీ బస్సు.. ఆటో ఢీ

- ముగ్గురు మృతి.. 13 మందికి గాయాలు
- వ్యవసాయ కూలి పనులకు వెళ్తుండగా ఘటన


ఆర్టీసీ బస్సును ఢీకొని నుజ్జునుజ్జయిన ఆటో


మృతిచెందిన శివ పార్వతి, హనుమాయమ్మ, హజరత్‌వలి

చిలకలూరిపేట, జనవరి 26: వ్యవసాయ పనులు చేసుకుని జీవనం సాగించే వారి బతుకులు అర్ధాంతరంగా ముగిశాయి. రోజుమాదిరిగానే గ్రామం నుంచి ఆటోలో పొలం పనులకు వెళ్తుండగా ఘోర ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా 13 మంది గాయపడిన ఘటన శుక్రవారం ఉదయం నరసరావుపేట - చిలకలూరి పేట మార్గంలో లింగంగుంట్ల గ్రామం వద్ద చోటుచేసు కుంది. చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన వారు ఆటోలో పొలం పనులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో లింగంగుంట్ల గ్రామం వద్ద ఆటో అదుపు తప్పి మాచర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చిలకలూరిపేట వస్తుండగా ఢీకొట్టింది. ఆటో బస్సు కిందకు వెళ్లింది. దీంతో బస్సులోని ప్రయాణికులను కిందకు దింపి.. బస్సును రోడ్డు పక్కకు బోల్తా వేసి ఆటోను తప్పించి కూలీలను రక్షించారు. ఆటో నుజ్జునుజ్జవడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో వికసిరి హనుమాయమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందగా, గన్నవరపు శివపార్వతి(65), షేక్ హజరత్‌వలి (70) ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మరో 13 మందికి గాయాలయ్యాయి. వీరిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. వీరిలో పది మందిని మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. గాయపడిన వారిలో గోరంట్ల శివకుమారి, పాలెపు రజని, చట్టు పార్వతి, ఎస్‌కో టేశ్వరమ్మ, షేక్ వలీమా, బేతంచర్ల మల్లీశ్వరి, పాలెపు శారద, షేక్ బానోజీ, షేక్ ఖాదర్‌బీ, షేక్ మ హబూబ్‌బీ, షేక్ మస్తాన్‌బీ, షేక్ బాజీ, ఆటో డ్రైవర్ షేక్ సుభానీలు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే రూరల్ ఎస్ఐ రవి కృష్ణ సంఘటనా ప్రదేశానికి చేరుకుని సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి పుల్లారావు చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి క్షతగాత్రులను, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిలకలూరిపేట వైసీపీ ఇన్‌చార్జ్ రాజేష్‌నాయుడు బాధి తులను పరామర్శించి మృతులకు రూ.లక్షచొప్పున, గాయపడిన వారికి రూ.20 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు.

## గుంటూరా.. గుంతలూరా..

- రోడ్ల దుస్థితిపై షర్మిల సెటైర్లు
- కాంగ్రెస్ వస్తే హోదాపైనే తొలి సంతకం
- ఏపీసీసీ చీఫ్‌కు శ్రేణుల ఘన స్వాగతం.. ర్యాలీ
- షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వైసీపీ నేతలు

గుంటూరు, జనవరి 26: 'ఇది గుంటూరా.. గుంతలూరా.. రోడ్లు వేసేందుకు డబ్బుల్లేవు..' అంటూ గుంటూరు నగర రహదారుల దుస్థితిపై ఏపీసీసీ చీఫ్ షర్మిల సెటైర్లు వేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం గుంటూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుంటూరు ఎన్‌జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షర్మిల ప్రసంగిస్తూ ఉద్యోగులకు కనీసం జీతాలిచ్చేందుకు కూడా డబ్బుల్లేని పరిస్థితికి రాష్ట్రాన్ని వైసీపీ పాలకులు తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాల్లేక అల్లాడిపోతున్నారన్నారు. రాష్ట్రంతో పాటు అందరి భవిష్యత్ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైన్యంగా మారాలన్నారు. బూత్‌స్థాయిలో కమిటీలు వేసి పార్టీకి పూర్వవైభవం దిశగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి సంతకం రాష్ట్రానికి ప్రత్యేక హోదా పైనే అని తెలిపారు. కాంగ్రెస్ రాకపోతే ప్రత్యేక హోదా, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ వంటి పథకాలు రావని కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటి వరకు ఉన్న రెండు ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని విమర్శించారు. షర్మిల కాంగ్రెస్‌లోకి రాకముందు వైసీపీ నేతలు వై నాట్ 175 అన్నారని, ఇప్పుడు షర్మిల రాకతో దేముడి దయ ఉంటే అధికారంలోకి వస్తామంటున్నారన్నారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి మహిళా సీఎంగా షర్మిల అవటం ఖాయమన్నారు. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలుపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఆంధ్రలో మార్పు రావాలి, కాంగ్రెస్ కావాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. అనంతరం వైసీపీ ఎస్సీ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, చీరాలకు చెందిన వైసీపీ నాయకుడు శ్యామ్‌లకు కాంగ్రెస్ కండువాతో షర్మిల పార్టీలోకి


సమావేశంలో ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల

ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పుల రాజు, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు షేక్ మస్తాన్‌వలి, సుంకర పద్మశ్రీ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు తాంతియాకుమారి, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా, గుంటూరు నగర కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, గంటా అంజిబాబు, అలెగ్జాండర్ సుధాకర్, షేక్ ఉస్మాన్, ఉడా మాజీ చైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నేతలు మదన మోహన్‌రెడ్డి, సయ్యద్ జబీవుల్లా, బాదినేడి కిషోర్, నూనె పవన్‌తేజ, కరిముల్లా, సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ షర్మిలకు కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ

# భారత రాజ్యాంగం - ముఖ్య చట్టాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

దిక్సూచి DIKSUCHI

**పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు 'భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం', 'రాజ్యాంగ పరిషత్' అంశాలను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. తొలుత రాజ్యాంగంలోని అన్ని అంశాలను అర్థం చేసుకోవాలి. ఆ తరవాత భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం, రాజ్యాంగ పరిషత్ అనే అంశాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయాలి.**



**భారత ప్రభుత్వచట్టం - 1935:** దీనిని భారత రాజ్యాంగానికి మాతృకగా చెప్పవచ్చు. ఈ చట్టంలో దాదాపు 70 శాతం అంశాలను భారత రాజ్యాంగంలో చేర్చారు. ఈ చట్టంలో పది షెడ్యూల్స్, 321 అధికరణలు ఉన్నాయి.

ముఖ్యాంశాలు

ప్రభుత్వ పాలనా అంశాలను మూడు జాబితాలుగా విభజించారు. వాటిలో
1) కేంద్ర జాబితా - 59 పాలనా అంశాలు
2) రాష్ట్ర జాబితా - 54 పాలనా అంశాలు
3) ఉమ్మడి జాబితా - 36 పాలనా అంశాలు

- అవశిష్ట అధికారాలు గవర్నర్ జనరల్‌కు లభిస్తాయి. రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తిని కల్పించారు.
- కేంద్రంలో ద్వంద్వ పాలన విధానాన్ని ప్రవేశపెట్టారు.(రాష్ట్రాల్లో ద్వంద్వపాలన రద్దు) రాష్ట్రాల్లో ద్వి శాసనసభా విధానాన్ని ప్రవేశపెట్టారు. ఢిల్లీలో ఫెడరల్ కోర్టును ఏర్పాటుచేశారు.
- ముంబై కేంద్రంగా ఆర్‌బిఐ(రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఏర్పాటుచేశారు. అలాగే జాతీయస్థాయిలో ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రాష్ట్రస్థాయిలో ప్రొవెన్షియల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్లను ఏర్పాటుచేశారు.
- ఇండియా నుంచి బర్మాను వేరు చేశారు. ఎస్సీలకు, క్రిస్టియన్లకు, యురోపియన్లకు, ఆంగ్లో-ఇండియన్‌లకు, కార్మికులకు ప్రత్యేక నియోజకవర్గాలు కొనసాగించారు. మహిళలకు ఓటు హక్కును కల్పించారు.

విమర్శ
1. ఇది బానిసత్వానికి మరోరూపం, భారతీయులపై బలవంతంగా రుద్దారు. గట్టి బ్రేకులు ఉండి ఇంజన్ లేని యంత్రం లాంటిదని నెహ్రూ అన్నారు.
2. బయటకు ప్రజాస్వామ్య రూపం ఉన్నట్లు కనిపించినా అంతర్గతంగా అంతా శూన్యం. ఇది భారతీయులపై బలవంతంగా రుద్దిన చట్టం అని మదన్ మోహన్ మాలవ్యా పేర్కొన్నారు.
3. ఇది కచ్చితంగా చెడ్డది, పూర్తిగా పిచ్చిది, అయినా అంగీకృతమైందని మహమ్మదాలి జిన్నా పేర్కొన్నారు.
4. ఈ చట్టంతో వైశ్రాయ్‌కి ముస్సోలినీ, హిట్లర్‌ను తలపించే నియంత్రణ అధికారాలను కల్పించారు. ఇది పొట్టి మనుషులు కట్టిన అపురూప కట్టడమని విన్‌స్టన్ చర్చిల్ అన్నారు.
5. మన దేశంలో నూతన బానిసత్వానికి నాంది వంటిది అని నెహ్రూ ఉద్ఘాటించారు.
6. భారత ప్రజలపై బ్రిటిష్ ప్రభుత్వం బలవంతంగా రుద్దిన చట్టమని కె.టి.షా చెప్పారు.

**ఆగస్టు ప్రతిపాదన-1940:** అప్పటి వైశ్రాయ్ లిన్‌లిత్ గో 1940 ఆగస్టున కొన్ని ప్రతిపాదనలు చేశారు. వాటిలోని ముఖ్యాంశాలు.
- రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఇండియాకి అధినివేశ ప్రతిపత్తి కల్పిస్తారు.
- ప్రాంతీయ ప్రభుత్వాలకు శాసన నిర్మాణ శాఖలు రూపొందించారు.
- ఈ కమిటీ సూచనల మేరకు రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పడింది.

**క్రిప్స్ రాయబారం - 1942:** రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ సైన్యాల తరఫున భారత సైన్యాలు పాల్గొనాలి. దానికిగానూ
1. రాజ్యాంగ నిర్మాణసభను ఏర్పాటు చేస్తారు.
2. స్వయం ప్రతిపత్తితో కూడిన పాలనా వ్యవస్థను ఇస్తారు.

- ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తిరస్కరించింది.
- క్రిప్స్ రాయబారాన్ని దివాలా తీసిన బ్యాంకు చెక్కు మీద ముందు తేదీ వేసి ఇచ్చినదిగా గాంధీ అభివర్ణించారు.
- క్రిప్స్ రాయబారాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ బొంబై సమావేశంలో క్విట్‌ఇండియా తీర్మానాన్ని చేసింది.

**క్విట్ ఇండియా ఉద్యమం-1942:** బ్రిటిష్ వారు ఇండియాను వదిలివెళ్లాలని డిమాండ్ చేసింది. ఈ ఉద్యమకాలంలో ఇచ్చిన నినాదాలు..
1. డూ (లేదా) డై (విజయమో వీర స్వర్గమో) - గాంధీ
2. క్విట్ ఇండియా - భారత జాతీయ కాంగ్రెస్
3. డివైడ్ - క్విట్ (విభజించండి - వెళ్లిపోండి) - ముస్లిం లీగ్
4. గ్రైండ్ అవర్ ఫోర్స్ అండ్ క్విట్ (మా బలాన్ని పెంచండి, వెళ్లిపోండి)- స్వదేశీ సంస్థానాలు.

**సి.ఆర్.ఫార్ములా - 1944:** కాంగ్రెస్, ముస్లిం లీగ్‌ల మధ్య ఐక్యత సాధించడం ద్వారా స్వాతంత్ర్య సిద్ధిని పొందవచ్చుననే ఉద్దేశంతో రాజగోపాలచారి ఈ పథకాన్ని రూపొందించారు.
- స్వాతంత్ర్యానంతరం ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా పాకిస్థాన్ ఏర్పాటు.
- మైనారిటీ ప్రజాభిప్రాయం ద్వారా పాకిస్థాన్ నిర్ణయం జరుగుతుంది.
- దీనిని కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు రెండూ విమర్శించాయి.
- రెండో ప్రపంచయుద్ధం అనంతరం బ్రిటన్‌లో జరిగిన ఎన్నికల్లో లేబర్‌పార్టీ నాయకుడైన క్లెమెంట్ అట్లీ బ్రిటిష్ ప్రధాని అయ్యారు. ఈయన బ్రిటన్ పార్లమెంటులో ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వబోతున్నామని ప్రకటన చేశారు. అట్లీ మంత్రివర్గంలోని ముగ్గురు సభ్యులను భారతదేశానికి పంపించారు. దీనినే మంత్రి త్రయ రాయబారం అంటారు.

**వేవెల్ ప్రణాళిక-1945:** నాటి గవర్నర్ జనరల్ దీనిని రూపొందించారు. దేశ సార్వభౌమాధికారం, విదేశీ వ్యవహారాలు, కరెన్సీ, రక్షణ వంటి జాతీయ ప్రాముఖ్యమున్న అంశాలపై బ్రిటిష్ ప్రభుత్వానికి అధికారం కల్పించి మిగిలిన అంశాలను భారతీయులకు అధికారం ఇవ్వడం. ఇండియాలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఒక యుద్ధ సలహా మండలిని ఏర్పాటు చేయడం. వైశ్రాయ్ కార్యనిర్వాహక వర్గం జాతీయ ప్రభుత్వంగా వ్యవహరిస్తుంది.

**సిమ్లా సమావేశం-1945:** కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య సయోధ్యను భూలాభాయ్ దేశాయ్, లియాఖత్ అలీఖాన్ మధ్య సామరస్యం కుదర్చడం దీని లక్ష్యం.
- పాకిస్థాన్ ప్రస్తావన లేదని ముస్లింలీగ్, స్వాతంత్ర్యంపై నిర్మాణాత్మక ప్రతిపాదన లేదని కాంగ్రెస్ ఈ సమావేశాన్ని బహిష్కరించాయి.



వి.చైతన్యదేవ్,
పోటీ పరీక్షల నిపుణులు

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/CUx7yJ లో చదవండి.

# ఓయూలో సెకండ్ ఫేజ్ అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జీ రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్(పీజీఆర్ఆర్‌సీడీఈ)- డిగ్రీ, పీజీ, అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా, అడ్వాన్స్‌డ్ డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికిగాను 2023-24 సెకండ్ ఫేజ్ (2024 ఫిబ్రవరి అకడమిక్ సెషన్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ప్రోగ్రామ్‌లను ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడీఎల్) విధానంలో నిర్వహిస్తారు. ఇవి రెగ్యులర్ డిగ్రీకి సమానం.

**డిగ్రీ:** బీఏ, బీఏ(మేథమెటిక్స్&స్టాటిస్టిక్స్), బీకాం(జనరల్), బీబీఏ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

**పీజీ**

- **ఎంబీఏ, ఎంసీఏ:** ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. వీటిని ఇంగ్లీష్ మాధ్యమంలో చదవాలి. కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. ఎంసీఏ ప్రోగ్రామ్‌నకు మాత్రం ఇంటర్/డిగ్రీ స్థాయిలో మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి. టీఎస్ ఐసెట్ 2023/ఏపీ ఐసెట్ 2023 అర్హత ఉండాలి. లేదంటే 2024 ఫిబ్రవరిలో ఓయూ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాయాల్సి ఉంటుంది.
- **ఎంఏ:** ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీష్, ఫిలాసఫీ, సోషియాలజీ, పబ్లిక్ పర్సనల్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ స్పెషలైజేషన్‌లకు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. హిందీ, ఉర్దూ స్పెషలైజేషన్‌లకు ఆ మాధ్యమాల్లో పదోతరగతి వరకు చదివి ఉండాలి. లేదంటే డిగ్రీ స్థాయిలో ఆ లాంగ్వేజ్‌ను ప్రధాన సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి.
- ఎంకాం ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.
- **ఎమ్మెస్సీ:** ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. డిగ్రీ(మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్)/బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు అర్హులు.

**అడ్వాన్స్‌డ్ డిప్లొమా:** ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. మేథమెటిక్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్, బయోఇన్ఫర్మాటిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, డేటా సైన్స్, అంత్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. బయోఇన్ఫర్మాటిక్స్‌కు మాత్రం కనీసం 50 శాతం మార్కులతో బీఎస్సీ/ బీఎస్సీ అగ్రికల్చర్/ బీఫార్మసీ/ బీవీఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఎంబీబీఎస్/ బీడీఎస్/ బీఏఎంఎస్/ బీయూఎంఎస్/ బీహెచ్ఎంఎస్/బీఈ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవాలి.

**అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా:** ఇందులో ప్రధాన స్పెషలైజేషన్ వేదిక్ ఆస్ట్రాలజీ. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. తెలుగు మాధ్యమంలో చదవాలి. వేదిక్ ఆస్ట్రాలజీ విభాగంలో డిప్లొమా/అడ్వాన్స్‌డ్ డిప్లొమా/పీజీ డిప్లొమా ఉత్తీర్ణులు అర్హులు.

**డిప్లొమా:** ప్రోగ్రామ్ స్పెషలైజేషన్ వేదిక్ ఆస్ట్రాలజీ. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. తెలుగు మాధ్యమంలో చదవాలి. ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.

**సర్టిఫికెట్ కోర్సు:** స్పెషలైజేషన్ యోగ. ప్రోగ్రామ్ వ్యవధి ఆర్నెల్లు. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. పదోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు అర్హులు.

- **అడ్మిషన్స్‌కు చివరి తేదీ:** మార్చి 31
- **వెబ్‌సైట్:** osmania.ac.in

## ఐఐఎఫ్‌టీలో ఆన్‌లైన్ ప్రోగ్రామ్

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ)- 'ఎక్స్‌పరిమెంటల్ ప్రోగ్రామ్ ఆన్ ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది మూడు వారాల వ్యవధి గల ఆన్‌లైన్ ప్రోగ్రామ్. ఇందులో ఆరు ఎక్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లేస్‌ల విజిట్ కూడా ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌లో మూడు ఫేజ్‌లు ఉంటాయి. మొదటి మూడు వారాలను మొదటి ఫేజ్‌గా; నాలుగు, అయిదు వారాలను రెండో ఫేజ్‌గా; చివరి రెండు వారాలను మూడో ఫేజ్‌గా పరిగణిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా వారాంతాల్లో లైవ్ ఆన్‌లైన్ ఇంటరాక్టివ్ సెషన్స్, కేస్ స్టడీ అనాలిసిస్, అసెస్‌మెంట్‌లు ఉంటాయి. మిడిల్/సీనియర్ లెవెల్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు, అంత్రప్రెన్యూర్స్, ఎక్స్‌పోర్ట్ సర్వీసెస్ ప్రొఫెషనల్స్ దరఖాస్తు చేసుకోవచ్చు. నిబంధనల ప్రకారం రిపోర్ట్‌లు సబ్మిట్ చేసినవారికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.20,000
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 14
- **వెబ్‌సైట్:** iift.ac.in

## జేఎన్‌టీయూహెచ్‌లో పీహెచ్‌డీ



హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూహెచ్)- పీహెచ్‌డీ రీసెర్చ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఫుల్ టైం, పార్ట్ టైం(ఎక్స్‌టర్నల్/ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్) కేటగిరీల్లో అడ్మిషన్స్ ఇస్తారు. యూజీసీ, సీఎస్ఐఆర్, డీఎస్‌టీ ఇన్‌స్పైర్, ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత పొందిన వారు; నెట్/జీప్యాట్/ గేట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్న వారు ఫుల్ టైం ప్రోగ్రామ్‌నకు అప్లయ్ చేసుకోవచ్చు. ఇంటర్వ్యూ, రీసెర్చ్ పబ్లికేషన్స్ వెయిటేజీ, ప్రపోజ్డ్ రీసెర్చ్ వర్క్ ప్రజెంటేషన్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. జేఆర్ఎఫ్ అర్హత/జాతీయ పరీక్ష స్కోర్ లేనప్పటికీ యూనివర్సిటీ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాసి ఎక్స్‌టర్నల్ ప్రోగ్రామ్‌లో చేరవచ్చు.

**విభాగాలు-స్పెషలైజేషన్‌లు**

- **ఇంజనీరింగ్:** సివిల్, మెకానికల్, మెటలర్జికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్
- **సైన్స్ అండ్ టెక్నాలజీ:** బయోటెక్నాలజీ, కెమికల్ సైన్సెస్-కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, వాటర్ రిసోర్సెస్ & ఎర్త్ అండ్ అట్మాస్ఫిరిక్ సైన్సెస్.
- **మేనేజ్‌మెంట్ సైన్స్:** మేనేజ్‌మెంట్
- ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్ కేటగిరీలో మేథమెటిక్స్, ఫిజిక్స్, ఫైనాన్స్ స్పెషలైజేషన్‌లు కూడా ఉన్నాయి.

**అర్హత వివరాలు:** ఇంజనీరింగ్ స్పెషలైజేషన్‌లకు సంబంధిత బ్రాంచ్‌లో బీఈ/బీటెక్/ఏఎంఐఈతో పాటు ఎంఈ/ఎంటెక్/ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషలైజేషన్‌లకు సంబంధిత సబ్జెక్టులతో ఎమ్మెస్సీ/ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. ఫార్మాస్యూటికల్ సైన్సెస్ స్పెషలైజేషన్‌కు బీఫార్మసీతోపాటు ఎంఫార్మసీ/ఫార్మాడీ పూర్తి చేసి ఉండాలి. మేనేజ్‌మెంట్ విభాగానికి ఎంబీఏ ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థులందరికీ పీజీ స్థాయిలో కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి. దివ్యాంగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు చాలు.

- **దరఖాస్తు ఫీజు:** ఫుల్ టైం ప్రోగ్రామ్‌నకు రూ.1500; ఎక్స్‌టర్నల్ ప్రోగ్రామ్‌నకు రూ.1000; ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్ ప్రోగ్రామ్‌నకు రూ.5000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** www.jntuh.ac.in

నవ్య | చిత్రజ్యోతి

# అభినందనల వెల్లువలో తడిసి ముద్దయిన అంజనీపుత్రుడు

**పద్మవిభూషణుడిపై అభినందనల కుంభవృష్టి కురిసింది. అభిమానులు, ఆత్మబంధువులతో మెగా నివాసం కిటకిటలాడింది. సినీ రాజకీయ ప్రముఖులతోపాటు బంధు, మిత్ర, సపరివారమంతా అభినందన చందనాలతో మెగాస్టార్‌ని అభిషేకించింది. భారతరత్నకు ఒక్కడుగు దూరంలోనే ఉన్న అంజనీపుత్రుడు ఆనందాతిశయాలతో కళకళలాడిపోయారు. తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అగ్రనిర్మాత దిల్‌రాజుతో సహా మెగా నివాసానికి వచ్చి చిరంజీవికి శుభాభినందనలు అందించారు. నేరుగా వందలాది మంది ఆయన్ను అభినందిస్తే.. మీడియా, సాంఘికమాధ్యమాల ద్వారా లక్షలాదిమంది మెగాస్టార్‌కి జేజేలు పలికారు.**



### విశ్వంభరతో విజయ పరంపర కొనసాగించాలి

కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డులకు ఎంపికైన వారికి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసానికి నిర్మాత దిల్ రాజుతో కలిసి వెళ్లి శాలువాతో సన్మానించారు. అనంతరం మెగాస్టార్‌తో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పునాదిరాళ్లు సినిమాతో చిరంజీవి తన ప్రస్థానాన్ని ప్రారంభించారని, త్వరలో విడుదల కాబోయే విశ్వంభరతో విజయ పరంపర కొనసాగిస్తారన్నారు. రక్తదానం, నేత్రదానం ద్వారా కోట్లాది మంది గుండెల్లో మెగాస్టార్ చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రశంసించారు.



### నాకు దక్కిన ప్రతి గౌరవం అభిమానులదే
- చిరంజీవి

దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారానికి నేను ఎంపికయ్యానని తెలిసినప్పుడు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో అర్థంకాలేదు. షాక్‌లో ఉండిపోయాను. నిజంగా చెప్పలేనంత ఆనందంగా ఉంది. ఈ గౌరవానికి కారణం నా అభిమానులే. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా.. నన్ను అన్నలా, బిడ్డలా, సొంత మనిషిగా భావించే కోట్లాది మంది అభిమానులు నాకు ఉండటం నా పూర్వజన్మ సుకృతం. నీడలా నాతో నడిచే కోట్లాది అభిమానుల ప్రేమ, ఆదరణ.. నా సినీకుటుంబం అండదండలు ఈ రోజు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయి. నాకు దక్కిన ప్రతి గౌరవం వారిదే. 45ఏళ్ల సినీ ప్రయాణంలో విభిన్నమైన పాత్రల ద్వారా వినోదం పంచడానికి శాయశక్తులా ప్రయత్నిస్తూనే ఉన్నాను. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన సమాజం కోసం ఎంతోకొంత చేయాలనే తాపత్రయం నాకెప్పుడూ ఉంటూనేవుంది. అందుకే సేవ చేసి రుణం తీర్చుకుంటున్నాను. వాళ్లిస్తున్న దానితో పోలిస్తే నేను చేస్తున్నది గోరంతే. ఈ నిజం ప్రతిక్షణం నాకు గుర్తొస్తూనేవుంటుంది. అదే నన్ను బాధ్యతగా ముందుకు నడిపిస్తూవుంది. ఇంతటి ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి నన్ను ఎంపికచేసిన భారతప్రభుత్వానికీ, ప్రధాని నరేంద్రమోడీగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

### తండ్రిగా మీ పాత్ర ఓ అద్భుతం

భారతీయ సినిమాపై ముద్ర.. అసంఖ్యాక అభిమానులను ప్రేరేపించడంలో మీపాత్ర అనితరసాధ్యమైనది. ఓ బాధ్యతగల పౌరునిగా నన్ను తీర్చిదిద్దడంలో తండ్రిగా మీ పాత్ర ఓ అద్భుతం. పవిత్రమైన నాదేశ నిష్కళంక పౌరులు మీరు. మిమ్మల్ని ఈ స్థాయిలో గుర్తించిన భారతప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- రామ్‌చరణ్

## గీతా ఆర్ట్స్‌లో మరోసారి బోయపాటి



కొన్ని కాంబినేషన్స్ గురించి వినగానే బ్లాక్‌బస్టర్ హిట్ ఖాయం అనిపిస్తుంది. అచ్చం అలాంటి కాంబినేషనే దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌లది. వీరిద్దరి కలయికలో అల్లు అర్జున్ హీరోగా 2016లో 'సరైనోడు' చిత్రం వచ్చిన సంగతి విదితమే. మాసివ్ బ్లాక్‌బస్టర్‌గా ఆ చిత్రం నిలిచి అత్యధిక వసూళ్లు సాధించింది. ఇప్పుడు మళ్లీ బోయపాటి దర్శకత్వంలోనే మరో చిత్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు అరవింద్. అయితే ఇందులో హీరో ఎవరన్నది త్వరలో ప్రకటిస్తారు. వైవిధ్యమైన వాణిజ్య కథాంశాలను అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించి ఎన్నో విజయాలు సొంతం చేసుకున్న అల్లు అరవింద్ మరో హిట్ సినిమా తీయాలనే తపనతో ఈ చిత్ర నిర్మాణ సన్నాహాలు ప్రారంభించారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరికొన్ని వివరాలు తెలియజేస్తామని దర్శకనిర్మాతలు చెప్పారు.




## విభిన్న కోణాల్లో మాస్ మహారాజా

గణతంత్రదినోత్సవ సందర్భంగా రవితేజ నటించిన రెండు సినిమాలకు చెందిన ప్రమోషన్స్ విడుదలయ్యాయి. ఆ రెండు సినిమాల్లో ఒకటి హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'మిస్టర్ బచ్చన్'కాగా, రెండోది కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొంది, ఫిబ్రవరి 9న విడుదల కానున్న 'ఈగల్'. ఈ రెండు సినిమాలకూ నిర్మాత ఒకరే కావడం విశేషం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్ ఈ చిత్రాలను నిరిస్తున్నారు. ఇక 'మిస్టర్ బచ్చన్' విషయానికొస్తే.. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేయగా, ఆ పోస్టర్‌లో రవితేజా బ్లూ షర్ట్, బ్యాగీ ఫ్యాంట్లో వింటేజ్ లుక్‌లో కనిపిస్తున్నారు. రవితేజతో పాటు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్న బిల్డింగులు, కార్లు ఎయిటీస్, నైన్‌టీస్ నాటి వాతావరణాన్ని తలపిస్తున్నాయి. 'నామ్ తో సనా హోగా' అనే ట్యాగ్‌తో రూపొందుతోన్న 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. షూటింగ్ ప్రస్తుతం కారంపూడిలో జరుగుతోంది. మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అయనంక బోస్. 'ఈగల్' విషయానికొస్తే.. దావ్‌జాండ్ స్వరపరిచిన 'ఈగల్స్ ఆన్ హిస్ వే..' అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో రవితేజ పోషిస్తున్న సహదేవ్ పాత్ర వైల్డ్ నేచర్‌ని పాట రాసిన జార్జినా మాథ్యూ సాహిత్యం అద్దంపడుతోంది. తనే స్వయంగా ఆలపించడం విశేషం. ఈ పాట విజువల్స్ రవితేజ కిల్లర్ అవతార్‌ని చూపిస్తున్నాయి. రవితేజ విభిన్న కోణాలున్న పాత్రను ఇందులో పోషించారని దర్శకుడు చెబుతున్నారు. అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రంలో నవదీప్, మధుబాల కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## దోచుకోవడానికి వస్తున్న నితిన్

'డబ్బు చాలా చెడ్డది. రూపాయి రూపాయి నువ్ ఏం చేస్తావ్ అంటే అన్నదమ్ముల మధ్య, అక్క చెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతాను అంటది. అన్నట్లే చేసింది. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ములు, ఆభరణాలేసుకున్నోళ్లంతా నా అక్కా చెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే, ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు. అయినా నేను హర్ట్ అవడం లేదు. ఎందుకంటే అయినవాళ్ల దగ్గర డబ్బులు తీయడం నా హక్కు. మై బేసిక్ రైట్. బికాజ్ ఇండియా ఈజ్ మై కంట్రీ. ఆల్ ఇండియన్స్ ఆర్ మై బ్రదర్స్ అండ్ సిస్టర్స్..' ఈ హ్యూమరెస్ డైలాగ్ చెబుతున్నది ఎవరో తెలుసా.. నితిన్. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న భారీ చిత్రంలో నితిన్ ఇలా దొంగ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు 'రాబిన్‌హుడ్' అనే టైటిల్ పెట్టినట్లు దర్శకనిర్మాతలు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్లింప్స్‌ను కూడా విడుదల చేశారు. నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సినిమాలో నితిన్ గెటప్, నటన ఎంటర్‌టైనింగ్ గా ఉంటాయని దర్శకుడు చెప్పారు. సరికొత్త పాత్రలో ఆయన్ని ప్రజెంట్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సినిమాటోగ్రఫీ: సాయి శ్రీరామ్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, కళ: రామ్ కుమార్, నిర్మాతలు: నవీన్ యర్నేని, వై.రవిశంకర్.



'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Hbk8jFH లో చదవండి.



బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

# రాజ్యాంగం అంటే ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు

**● 1501 వ వరోజు రైతుల ఆందోళనలు**

తుళ్ళూరు, జనవరి 26: భారత రాజ్యాంగం అమలు జరగిన రిపబ్లిక్ డే రోజున కూడా రైతులకు విముక్తి లేదని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు భూములిచ్చిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం ఒప్పందం చేసుకొని రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వానికి భూములిచ్చామన్నారు. చట్ట వ్యతిరేకంగా అమరావతిని కాదని, మూడు రాజధానులని సీఎం జగన్‌రెడ్డి ప్రకటన చేయటం అప్రజాస్వామికమన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1501వ రోజుకు చేరుకున్నాయి. రిపబ్లిక్ డే సందర్భంగా తుళ్లూరు రైతు ధర్నా శిబిరం వద్ద త్రివర్ణప తాకాన్ని ఎగురవేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. తెల్లదొరల మాదిరిగా సీఎం జగన్‌రెడ్డి పాలన చేస్తున్నాడన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. తుళ్లూరు, మందడం, వెంకటపాలెం, నెక్కల్లు, అనంతవరం, ఉద్దండ్రాయునిపాలెం, వెలగపూడి తదితర రాజధాని గ్రామాలలో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

**● మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ**



మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ

కొల్లిపర, జనవరి26: గుంటూరు పార్లమెంట్ పరిధిలో పొన్నూరు నియోజకవర్గం వడ్లమూడిలో ఈనెల 29వతేదీన జరిగే టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ, తెనాలి నియోజకవర్గ పరిశీలకుడు కొనకళ్ల నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని పిడపర్తిపాలెంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు బొల్లు యోగానందచటర్జీ, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని దించేందుకు.. రా కదలిరా

**● బహిరంగ సభకు ఏర్పాట్లు ముమ్మరం ● ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

చేబ్రోలు, జనవరి 26: రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను అంతమొందించేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు రా కదలి రా సభలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. మండలంలోని వడ్లమూడి గ్రామంలో ఈ నెల 29వ తేదీన జరగనున్న రా కదలిరా బహిరంగ సభ ప్రాంగణాన్ని శుక్రవారం టీడీపీ, జనసేన నాయకులు పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ క్వారీ బాల కోటేశ్వరస్వామి ఆశీస్సులతో సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఓటమి తప్పదని గ్రహించిన జగన్‌మోహన్ రెడ్డి అసత్య ప్రచారాలకు దిగారని ఆరోపించారు. కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని అన్నారు. సత్తెనపల్లిలో మనిషి చనిపోతే ఇచ్చే పరిహారంలో కూడా మంత్రి రాంబాబు కమీషన్ తీసుకునే స్థాయికి దిగజారారని దుయ్యబట్టారు. పొన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పెద్దఎత్తున గ్రావెల్ దోపిడీకి తెరలేపారని ఆరోపించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అభివృద్ధిని శూన్యం చేసారన్నారు. రా కదలిరా సభలో చంద్రబాబు స్పందిస్తున్న ప్రశ్నలతో పాలకులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే అజెండాగా టీడీపీ, జనసేన పొత్తు సాగిస్తున్నట్లు చెప్పారు. ప్రత్తిపాడు ఇన్‌చార్జి బి .రామాంజనేయులు మాట్లాడుతూ జగన్‌కు అన్ని వర్గాల ప్రజలు గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో నాట్స్ మాజీ అధ్యక్షుడు మన్నవ మోహన కృష్ణ, గుంటూరు తూర్పు ఇన్‌చార్జి నసీర్ అహ్మద్, పోతినేని శ్రీనివాస్, సుఖవాసి శ్రీనివాసరావు తదితర టీడీపీ నాయకులతో పాటు నాయిబ్ కమల్, చెందు శ్రీరాములు, వల్లంశెట్టి శ్రీధర్, ఎర్రసాని నాగభూషణం తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



వడ్లమూడిలో సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న నరేంద్ర కుమార్, టీడీపీ, జనసేన కీలక నాయకులు

**సభా ప్రాంగణానికి ఎన్‌టీఆర్ పేరు..**

ఈ నెల 29వ తేదీన వడ్లమూడిలో జరిగే రా కదలి రా బహిరంగ సభా ప్రాంగణానికి ఎన్టీఆర్ సభా ప్రాంగణంగా టీడీపీ, జనసేన నాయకులు పేరు పెట్టారు. సభా వేదిక కోసం సుమారు మూడెకరాలు, హెలిప్యాడ్ కోసం 2.50 ఎకరాలు, ప్రజలు సభా ప్రాంగణంలో ఆసీనులయ్యేందుకు 25 ఎకరాలు భూమిని ఇప్పటికే చదును చేశారు. వీఐపీ గ్యాలరీలు, హెలిప్యాడ్ ఏర్పాట్ల పనులను శుక్రవారం ప్రారంభించారు. సభావేదిక ప్రాంగణానికి ఉన్న పలు రహదారుల్లో వాహనాలు పార్కింగ్ చేసుకునేలా సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను నరేంద్ర కుమార్ దగ్గర ఉండి పరిశీలిస్తున్నారు.

# నేడు గురజాలలో.. మెగా జాబ్‌మేళా

**● యరపతినేని ఆధ్వర్యంలో ఏర్పాటు**

**● 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు**



పిడుగురాళ్ల, జనవరి 26: గురజాల నియోజకవర్గానికి చెందిన యువతీ యువకులకు ఐటీ, నాన్ ఐటీ కంపెనీల ద్వారా సుమారు 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నేడు జరుగనుంది. గురజాల సమీపంలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేశారు. టెక్ మహీంద్ర, ఫ్లిప్‌కార్ట్, పేటీఎం, హీరో, కాల్‌ఫర్‌జాబ్, ఎసెన్చర్, డిక్సాన్, డైఫిల్, హెటిరోఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ, అపోలో, ఐసీసీఎస్, జయభేరి, యురేఖా తదితర కంపెనీలు కూడా జాబ్‌మేళాలో పాల్గొననున్నాయి. నాలుగు రోజుల వ్యవధిలోనే సుమారు 1500 మందికి పైగా యువతీ యువకులు ఆన్‌లైన్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు వీలుగా సుమారు 40 గదులు ప్రత్యేక వసతులతో కేటాయించారు.

**పల్నాడు యువతకు ఉద్యోగ భద్రతే లక్ష్యం : యరపతినేని**

నాలుగున్నరేళ్లుగా గురజాలలో వేలాది మంది యువతీ యువకులు డిగ్రీలు, పీజీ పట్టభద్రులై వున్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదు. పల్నాడు వాసిగా ఇక్కడి యువతకు నేను చేతనైనంత వరకు ఉద్యోగ, ఉపాధి భద్రత కల్పించేందుకు కృషి చేస్తున్నా. నేను గురజాలలో నిర్వహించే మెగా జాబ్‌మేళాలో 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఫిబ్రవరిలో పిడుగురాళ్లలో మరో జాబ్‌మేళా నిర్వహించి మరికొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా వున్నా. అంతేకాకుండా గురజాల నియోజకవర్గంలో వున్న అనేక సిమెంట్ పరిశ్రమల్లో కూడా స్థానిక యువతకే ప్రాధాన్యం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చించి ఉద్యోగాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# జగన్‌కు ఓటమి భయం

**● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు**



నరసరావుపేట టౌన్, జనవరి 26: జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చిన జగన్ ఓటమి భయంలో ఉన్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నా వెంట్రుక కూడా పీకలేరు, నన్నే నమ్మండి, మిమ్మల్ని నమ్ముకున్నా అంటూ ఏటా ప్రజల్ని నమ్మించేందుకు ఊకదంపుడు ప్రకటనలు చేసి నేడు సంతోషంగా దిగిపోతానని జగన్‌రెడ్డి అనడం వెనుక పెద్దకారణం ఉందన్నారు. ఐదేళ్ళలో ప్రజా వనరులను, ప్రజలను రూ.4 లక్షల కోట్లు దోచుకున్నారని, రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి నేడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రానివ్వకుండా తరిమి వేయడమే కాక, పెట్టుబడులు పెట్టే వారిని బెదిరించారని అన్నారు. ఒక్క చాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు ప్రజలంగా నష్టపోయి జగన్‌రెడ్డిని ఎప్పుడు గద్దె నుంచి ఇంటికి పంపుదామా అని ఎదురు చూస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్యలో రాష్ట్రం 2018లో 3వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 19వ స్థానానికి పడిపోయిందని కేంద్రం విడుదల చేసిన ఫౌండేషనల్ లెర్నింగ్ నివేదిక ప్రకారం బహిర్గతమైందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలు, అరాచకాలు ప్రజలు ఎప్పుడో గుర్తించారని, వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి సరైన గుణపాఠం చెప్పాడం ఖాయమన్నారు.

# వైసీపీ ముఖ్య నేతలు.. టీడీపీలోకి..

**● పార్టీని వీడుతున్న దుగ్గిరాల వైసీపీ ముఖ్య నాయకులు**

**● లోకేశ్ సమక్షంలో చేరికలు**

**● రెట్టించిన ఉత్సాహంతో టీడీపీ క్యాడర్**



పాటిబండ్ల కృష్ణప్రసాద్ | యేళ్ల జయలక్ష్మి | యడ్ల వెంకట్రావు | కొరిటాల సురేష్ | పాటిబండ్ల హరిప్రసాద్ | కొండూరు ముత్తయ్య

దుగ్గిరాల, జనవరి 26: మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలానికి చెందిన వైసీపీ ముఖ్యనేతలు టీడీపీలో చేరేందుకు సిద్ధం అయ్యారు. వైసీపీలోని కొందరు నాయకులు ఇప్పటికే టీడీపీలో చేరారు. వైసీపీ కీలక నేత విజయసాయిరెడ్డి మాజీ జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి ఇంటికి వచ్చి వైసీపీలోనే కొనసాగాలని కోరినప్పటికీ తమ నిర్ణయం మార్చుకునే ప్రసక్తే లేదని ముఖానే చెప్పేయడం ఆ పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదు. తాజాగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా 14 ఏళ్ల పాటు కొనసాగి, జడ్పీటీసీగా 80 ఏళ్ల వయస్సులో విజయం సాధించి ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులు, చిలువూరు గ్రామానికి చెందిన యడ్ల వెంకట్రావు(పెద్దాయన) టీడీపీలో చేరనున్నారు. చిలువూరు గ్రామ మాజీసర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మితో పాటు, పెదపాలెం సర్పంచ్, దుగ్గిరాల యార్డు మాజీ ఛైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, గత 18 ఏళ్లుగా దుగ్గిరాల సొసైటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్న వైసీపీ ముఖ్యనాయకుడు పాటిబండ్ల హరిప్రసాద్, మార్కెట్ యార్డు మాజీఛైర్మన్ కొండూరు ముత్తయ్య, పెనుమూలి సొసైటీ ఛైర్మన్ కొరిటాల సురేష్, తుమ్మపూడికి వైసీపీ ముఖ్యనాయకుడు వాసిరెడ్డి లీలాప్రసాద్‌లు కూడా శనివారం మధ్యాహ్నం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో పార్టీ కండువా వేసుకోనున్నారు. శృంగారపురం సర్పంచ్ సుధారాణి, పెనుమూలి సర్పంచ్ కొరిటాల పద్మావతి, మాజీసర్పంచ్ కొరిటాల సురేష్, పేరుకలపూడి, శృంగారపురం, కేఆర్‌కొండూరు, వీర్లపాలెం, గొడవర్రు, పెదకొండూరు తదితర గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు సైతం వారి ముఖ్య అనుచరులతో కలిసి టీడీపీలో చేరనున్నారు.

**అభివృద్ధి కనుచూపుమేరలో కానరాకనే..**

వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అభివృద్ధి మచ్చుకైనా ప్రజలకు చూపలేకపోయారని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు యేళ్ల జయలక్ష్మి అన్నారు. వైసీపీని వీడి విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో భవిష్యత్ ప్రయాణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రాజకీయ ప్రాధాన్యం ఉన్న కుటుంబంలో నుంచి వచ్చానని, తాత యడ్ల సాంబయ్య, మామ నాగేశ్వరరావులు సర్పంచ్‌లుగా విలువలతో పనిచేశారని, వారి స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. వైసీపీలో ఉంటూ అవమానాలు ఎదుర్కొన్నామని, గ్రామాల్లో అభివృద్ధి లేకపోవడం, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు సైతం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోవడం ఇష్టం లేకనే పార్టీని వీడాల్సి వచ్చిందన్నారు. పార్టీకోసం అవమానాలు దిగమింగుకుని పార్టీకోసం పనిచేస్తున్నప్పటికీ తమ మాటకు విలువలేకుండా పోయిందన్నారు. ప్రజల్లోకి వెళ్లి అభివృద్ధి గురించి మాట్లాడలేని పరిస్థితి నెలకొందన్నారు. నాలా ఇంకా ఎంతోమంది అన్నీ దిగమింగుకుని కొనసాగుతున్నారన్నారు.

**ఎలాంటి నిధుల మంజూరు లేదు..**

పరిసర పదిగ్రామాల్లో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన పెదపాలెం ప్రస్తుత సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, దుగ్గిరాల నియోజకవర్గం ఉండగా అప్పటి ఎమ్మెల్యే వెంకటరెడ్డి నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తొలుత ఎంపీటీసీగా గెలుపొందానని, 2001, 2007 పెదపాలెం గ్రామసర్పంచ్‌గానూ, 2005లో మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గానూ కొనసాగానన్నారు. తమ కుటుంబం నుంచి పాటిబండ్ల ధనలక్ష్మి ఎంపీటీసీగాను గెలుపొందారని, ప్రజల్లో టీడీపీ పట్ల పెరుగుతున్న ఆదరణతోనే ఆ పార్టీలో చేరుతున్నామన్నారు.

**18 ఏళ్లుగా దుగ్గిరాల సొసైటీ ఛైర్మన్‌గా..**

మండలంలో 14గ్రామాలకు ఒకే సొసైటీగా ఉన్న దుగ్గిరాల సొసైటీకి 18ఏళ్లుగా ఛైర్మన్‌గా కొనసాగుతున్న పాటిబండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ లోకేశ్ మంగళగిరిలో ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ పేదలు, బడుగులకోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి టీడీపీ చేరాలని నిర్ణయించుకున్నానన్నారు.

# లౌకిక, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

**● ప్రజా, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రజా, కార్మిక, రైతు సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), జనవరి 26: రైతులకు, కార్మికులకు, పేద ప్రజలకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలకు వ్యతిరేకంగా... రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ప్రజా, కార్మిక, రైతుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా వామపక్ష, పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ బీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమై పాత బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం, పేరేచర్ల బస్టాండ్ మీదగా చుట్టుగుంట వరకు సాగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్లు, మోటార్ సైకిల్ వాహనాల ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వంనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. కేంద్రం ప్రజాతంత్ర హక్కులను, రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని మండిపడ్డారు. మోదీ పాలనలో పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత 26% ఆత్మహత్యలు పెరిగాయని గుర్తుచేశారు. కార్మిక, కర్షకులు కలసి మోదీని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ అధ్యక్షతను జరిగిన ఈ కార్యక్రమంలో కే వీవీ ప్రసాదు, పాశం రామారావు, వెలుగూరి రాధాకృష్ణమూర్తి, కళ్లం రాజశేఖరరెడ్డి, దండా లక్ష్మీనారాయణ, కాలువ శ్రీధర రావు, పాటిబండ్ల కోటేశ్వర రావు, బైరగాని శ్రీనివాసరావు, ఈమని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి భారీ చేరికలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

దుర్గి, జనవరి 26: మండలంలోని అడిగొప్పులలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. వీరిని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గమంతా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బ్రాండ్ పేరుతో మద్యం విచ్చలవిడిగా నడుస్తోందని ఆరోపించారు. కొండలు, గుట్టలను కొల్లగొడుతూ అక్రమ సంపాదన చేస్తున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ పిన్నెల్లి సోదరులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నా ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ సుమారు 100కు పైగా సంక్షేమ పథకాలు ఎత్తివేశారన్నారు. సొంత చెల్లిని, తల్లిని దుర్మార్గంగా బయటకు పంపిన కఠినాత్ముడని, అలాంటి వారి మాయమాటల్లో మరలా పడితే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. గుక్కెడు నీరు కూడా ఇవ్వని అసమర్థుడు ఈ ఎమ్మెమల్యే అన్నారు. తాము అధికారంలోకి రాగానే చర్చి పునరుద్ధరణ చేస్తానని, నీటి ట్యాంకరు ఏర్పాటు చేసి నీటిని అందించడంతోపాటు ఎస్సీ, ఎస్టీ కాలనీలో సైడు కాలువలతోపాటు సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీనిచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని, ఇబ్బందులు పడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 35 మంది ఎంపీడీవోల బదిలీలు

గుంటూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 35 మంది ఎంపీడీవోలను ఇతర జిల్లాలకు పంచాయతీరాజ్ శాఖ బదిలీ చేసింది. కృష్ణా జిల్లాకు షేక్ మెహబూబ్ సుభాని, జి.చంద్రశేఖర్‌రావు, డి.రాంబాబు, ఐ.సత్యన్నారాయణ, ఎన్.నాగలక్ష్మి, బి.మారుతిశేషమాంబ, కె.శివపార్వతి, ఎ.శ్రీరమ్య, ఎ.దీప్తి, పి.ఉమాదేవి, ఎన్.వెంకటేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావులను బదిలీ చేసింది. ప్రకాశం జిల్లాకు బి.బాబురావు, పీజే విలియమ్స్, పి.శివసుబ్రహ్మణ్యం, షేక్ గౌసియాబేగం, కె.సమతవాణి, వై.హనుమరెడ్డి, ఫణికుమార్ నాయక్, యూబీ వరప్రసాద్, పి.పుట్టారెడ్డి, పీఎస్ పద్మాకర్, బి.శ్రీనివాసరెడ్డి, కె.నరసింహారావు, జి.కాశయ్య, కె.మాధ్యూబాబు, జీవీ సత్యన్నారాయణ, పి.సీతారామయ్య, ఎం.శ్రీదేవి, టి.సుగుణమ్మ, వి.విజయలక్ష్మి, ఎం.శోభారాణి, వై.రాజగోపాల్, వై.మహాలక్ష్మి, బి.మహేష్‌బాబులను బదిలీ చేసింది.

# మేఘాలయపై ఉత్తరప్రదేశ్ రికార్డు విజయం



అల్మాస్ భరద్వాజ్

మంగళగిరి సిటీ, జనవరి 26: మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం నుంచి బీసీసీఐ అండర్-23 మహిళల వన్డే క్రికెట్ టోర్నీ గ్రూపు-డీ మ్యాచ్‌లు ఆరంభమయ్యాయి. తొలిరోజు మేఘాలయపై ఉత్తరప్రదేశ్ మహిళల జట్టు పది వికెట్ల తేడాతో రికార్డు విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మేఘాలయ జట్టు 28.4 ఓవర్లలో కేవలం 64 పరుగులు మాత్రమే చేసి ఆలౌటయింది. మేఘాలయ బ్యాటర్లు మ్యాన్సి, చియాంచి చెరో 16 పరుగులు చేయగా, ఉత్తరప్రదేశ్ బౌలర్ అల్మాస్ భరద్వాజ్ 8 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనతో బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరప్రదేశ్ జట్టు 7.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 66 పరుగులు చేసింది. బబితా యాదవ్ అత్యధికంగా 26 పరుగులు చేసింది. తదుపరి మ్యాచ్ బరోడా, మేఘాలయ జట్ల మధ్య ఈ నెల 28వ తేదీన జరుగనుంది.

# టీడీపీలో చేరిన కొలికపూడి శ్రీనివాసరావు



గుంటూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో శుక్రవారం పలువురు నేతలు పార్టీలో చేరారు. కొలికిపూడితో పాటు, కడప జిల్లా కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, ఆదోనికి చెందిన ఏసీ శ్రీకాంత్‌రెడ్డిని అధినేత చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలనకు చరమగీతం పాడేందుకు, టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రం కోసం, యువత భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిపించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

# పాత్రికేయులపై ఉపా చట్టం ప్రయోగించడం అప్రజాస్వామికం

**● కేరళ ప్రముఖ పాత్రికేయుడు సిద్దిక్ కప్పన్**



మాట్లాడుతున్న సిద్దిక్ కప్పన్, పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), జనవరి 26: ప్రజల సమస్యలను, వాస్తవ దృక్కోణం నుండి ప్రపంచానికి తెలియజేయడమే నేరంగా భావించి తనపై "ఉపా"మనీ లాండరింగ్ కేసులు పెట్టారని ప్రముఖ కేరళ జర్నలిస్టు సిద్దిక్ కప్పన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) సంయుక్త ఆధ్వర్యంలో బ్రాడీపేట యుటిఎఫ్ హాలులో శుక్రవారం 'సిద్దిక్ కప్పన్'తో కొన్ని గంటలు అనే అంశంపై సభ నిర్వహించారు. సిద్దిక్ కప్పన్ మాట్లాడుతూ 28 నెలలు జైలులో ఉన్నామని, జైలులో దుర్భర పరిస్థితులు ఉన్నాయని, రాజ్యమే కాకుండా అధికారులు కూడా ఫాసిస్ట్ స్వభావాన్ని సంతరించుకుంటున్నారని వివరించారు.. ఇంత నిర్బంధ పరిస్థితుల్లోను దేశంలో అవగాహన పరిస్థితులు కనిపించాయని, పెరుగుతున్న నిర్బంధాన్ని, ఫాసిజాన్ని పౌర హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం కొన్ని సంఘాలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. సభలో ప్రజా సంఘాల నాయకులు రమాసుందరి, విష్ణు, బి. పద్మ, రమేష్, పట్నాయక్, ప్రత్యూష సుబ్బారావు, యు. గనిరాజు, రెహనా, ఎం. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

## బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 116, 124, 135 |
| చికెన్ విత్ స్కిన్ | 218.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 228.00 |


ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

**ఉద్యోగావకాశాలు**

→ గుంటూరులో ప్రముఖ కంపెనీలో పని చేయుటకు హిందీ బాష మరియు కంప్యూటర్ నాలెడ్జి కల్గిన ఎంప్లాయిస్ కావలెను. సోషల్ మిడియా బాగా తెలిసిన వారికి ప్రాముఖ్యత. Cell No : 94932 41199, 90000 13471. AJG-GNT

**అమ్మకం**

→ గుంటూరుకు అత్యంత సమీపంలో అంకిరెడ్డిపాలెం రోడ్డు (ఇన్నర్ రింగ్‌రోడ్డు - నల్లపాడు) లో కన్నా టవర్స్ అపార్ట్‌మెంట్ నందు 204 నంబర్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8790907243, 9440613331 AJG-151745

**స్థలం అమ్మకము**

→ గుంటూరు సిటీ పాత గుంటూరులో మానూరివారి వీధిలో 67 గజముల స్థలం అమ్మబడును. వివరాలకు : B S Rao, Phone No: 9490020123 AJG-184456

**PLOT FOR SALE**

→ 300 చ॥గజల భోగి స్థలము (దక్షిణ ఫేసింగ్) చిలకలూరిపేట - చీరాల రోడ్డు నందు గల నరసింహస్వామి దేవాలయం దగ్గరలో అమ్మకమునకు కలదు. గృహములకు గోడౌన్లకు అనుకూలమైనది. సంప్ర॥ 94903 19847, 83098 89615. RK-1305

→ వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు మున్సిపాలిటీ పరిధి ఇన్నర్ రింగ్ రోడ్డు (గొర్లవారిపాలెం)లో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్స్, రాజధాని నుండి 200 అడుగుల రోడ్డును ఆనుకొని నూతన వెంచర్ CRDA ప్లాట్లు కలవు. 75% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. సంప్ర॥ 99123 42199, 7661014341. AAA-8653

**CHANGE OF NAME**

→ I, JAMEERA BANU (Old Name) W/o. HABEBULLAH BAIG, R/o. D.No.4-29-69, Lenin Road, Nandulapeta, Tenali, Guntur District, have changed my name to JAMERABHANU SHAIK W/o. HABEBULLAH BAIG as per Aadhar (New Name). Hereafter my name is known as JAMERABHANU SHAIK W/o. HABEBULLAH BAIG. AJG-184089

→ I Sayad Karimulla S/o Asham, D.No. 16-38-6, Jamal Saheb Street. Salipeta, Tenali. Guntur Dist. A.P., Have my Sur name Spelling is Sayad Karimulla recored Mistaki Syed. Sayad Karimulla is Correct. This is Infomed all Concerned. RK-1312

→ I SAYYAD SAIDA S/o HASHAM, D.No. 16-38-5, Jamal Saheb Street. Salipeta, Tenali. Guntur Dist. A.P., Have Changed my Name From Syed Sydulu (old Name) to Sayyad Saida. This is Infomed all Concerned. RK-1313

**ఆయుర్వేదం**

→ అంగస్తంభన లేకపోవడం, సెక్స్‌లో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు మూలికౌషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చు. డా. సిహెచ్. రామకృష్ణ, VJA సెల్ : 84650 56299 AJB-896

**గోల్డ్ ఫైనాన్స్**

→ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌ను బట్టీ రేటు. స్పాట్ క్యాష్ సెల్: 77801 13535 AJB-181869

**ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు**

**99854 03281**

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

| | |
|---|---|
| గుంటూరు 1 టౌన్ | 97036 18725 |
| గుంటూరు 2 టౌన్ | 99854 01056 |
| తెనాలి | 99854 11202 |
| నరసరావుపేట | 99854 11206 |
| బాపట్ల | 99663 35084 |
| పిడుగురాళ్ళ | 93909 05725 |
| మంగళగిరి | 93986 73618 |
| అమరావతి | 95027 86195 |
| పొన్నూరు | 97042 99094 |
| రేపల్లె | 99854 12254 |
| చిలకలూరిపేట | 99639 84109 |
| వినుకొండ | 99662 50266 |
| మాచర్ల | 88861 19952 |
| సత్తెనపల్లి | 91103 23914 |
| ప్రత్తిపాడు | 63004 34285 |

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్




| | |
|---|---|
| గుంటూరు : సరస్వతిథియేటర్ | రేపల్లె : రాజ్యలక్ష్మీ |
| గుంటూరు : హరిహరమహల్ | బాపట్ల : విజయకృష్ణ |
| గుంటూరు : వి.ప్లాటినో | పొన్నూరు : శ్రీలక్ష్మీ |
| గుంటూరు : ది సినిమాస్ | మంగళగిరి : అన్నపూర్ణ |
| గుంటూరు : జెపిఎల్‌ఇసినిమాస్ | ఉండవల్లి : శ్రీరామకృష్ణథియేటర్ |
| తెనాలి : సంగమేశ్వరథియేటర్ | సత్తెనపల్లి : ఈశ్వరసాయి |
| ఒంగోలు : సత్యంథియేటర్ | మాచర్ల : వెంకటేశ్వర |
| ఒంగోలు : రవిప్రియమాల్ | వినుకొండ : సురేష్‌మహల్ |
| చీరాల : సురేష్‌మహల్ | అద్దంకి : మిని VNS |
| నరసరావుపేట: లక్ష్మీనరసింహడీలక్స్ | టంగుటూరు: వెంకటేశ్వర |
| చిలకలూరిపేట : సాయికార్తీక్ | ఇంకొల్లు : రామకృష్ణమిని |
| | చీమకుర్తి : కె3కెసినిమాస్ |

## చంద్రబాబు వస్తేనే యువతకు జాబు : యరపతినేని



భవిష్యత్ గ్యారంటీ కార్డులను అందజేస్తున్న యరపతినేని తదితరులు

పిడుగురాళ్ల, జనవరి 26: అధికారం కోసం అలవికాని హామీలిచ్చి ఏ ఒక్క సామాజికవర్గానికి న్యాయం చేయలేని జగన్‌ను రేపటి ఎన్నికలలో ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జానపాడు గ్రామంలో 3వ రోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పార్టీ శ్రేణులు, మహిళలు, బీసీ సామాజికవర్గ నేతలు యరపతినేనికి ఘనంగా స్వాగతం పలికారు. యరపతినేని మాట్లాడుతూ జనవరిలో జాబ్ క్యాలెండర్ అని గొప్ప ప్రకటన చేసిన జగన్ ఐదేళ్లుగా ఏ ఒక్కరికైనా భద్రత కలిగే ఉద్యోగాలు కల్పించాడా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజికవర్గాలకు సైతం ఆర్థికంగా పతనం చేస్తున్నాడని మండిపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు జానపాడులో యరపతినేనికి బంతిపూలతో అడుగడుగున స్వాగతం పలికారు. యర్నాని రామకృష్ణ నివాసంలో జనసేన, కాపు సంఘ నేతలతో యరపతినేని సమావేశమై రేపటి ఎన్నికలలో అందరం ఐక్యంగా నిలుద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో గండికోట వెంకటేశ్వర్లు, యడ్లపల్లి నారాయణ, చింతలపూడి రామ్మూర్తి, ముప్పాళ్ల సాంబయ్య, వున్నం సురేష్, మక్కెన రాజు, ఖాశిం, ముప్పాళ్ల రమేష్, అంజిబాబు, యేలూరి కోటేశ్వరరావు, బండ్ల వెంకటేష్, ముజావర్, మౌలాలి, కామిశెట్టి రమేష్, పసుపులేటి నరసింహారావు, ఆవుల సుబ్బారావు, మల్లెల రామాంజి, రమేష్, సూరం నాగమల్లి, తోట రామదాసు, రఫీ, తదితరులున్నారు.

### టీడీపీలో చేరిక

గురజాల, దాచేపల్లికి చెందిన పలువురు శుక్రవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో కలిసిన పలువురు వైసీపీ నేతలు, సానుభూతిపరులు నాలుగేళ్లుగా ఎటువంటి గౌరవం లేకుండా వుండటాన్ని తట్టుకోలేకపోయామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గురజాల నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త తిరుమలశెట్టి ఆంజనేయులు, సయ్యద్ సైదా, కమతం వెంకటరావు, కొప్పుల శేఖర్, కరాలపాటి మల్లేశ్వరరావు గుప్తా, వాసవం అచ్చయ్యతో పాటు మరికొందరికి యరపతినేని శ్రీనివాసరావు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

### చిన్నారికి యరపతినేని ఆర్థికసాయం

గురజాలటౌన్, జనవరి 26: పట్టణంలోని 16వ వార్డుకు చెందిన వేముల బాలయేసు, స్వర్ణలత దంపతుల కుమార్తె నేహ క్యాన్సర్‌తో బాధపడుతోంది. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం పిడుగురాళ్లలోని టీడీపీ కార్యాలయంలో రూ.15 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ శరమాళ్ల హనుమంతురావు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో బీసీలకు అన్యాయం : కొమ్మాలపాటి



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు, జనవరి 26 : ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎటువంటి నిధులు ఇవ్వకుండా బీసీల కు అన్యాయం చేశార ని, వచ్చేది టీడీపీ ప్ర భుత్వమేనని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పెదకూరపాడులోని సాయి శ్రీనివాస్ కళ్యాణ మండపంలో శుక్రవారం జయహో బీసీ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అధ్యక్షత వహించారు. శ్రీధర్ మాట్లాడుతూ పెదకూరపాడులో టీడీపీ జెండాను ఎగుర వేసేందుకు కలసి కట్టుగా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, జిల్లా నాయకులు పఠాన్ నూర్జహాన్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, మండల టీడీపీ నేతలు వడ్లమూడి అప్పారావు, మోదుగుల చంద్రశేఖర్, కోరంపల్లి వెంకటరావు, నరేంద్ర, తుళ్ళూరి సాంబశివరావు, బాష్యం ఆంజనేయులు, షేక్ ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

● వాడవాడలా జాతీయ పతాక రెపరెపలు



టీడీపీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న కన్నా లక్ష్మీ నారాయణ తదితరులు

సత్తెనపల్లి జనవరి 26 : పట్టణంలోని రఘురాం నగర్‌లోగల టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు యెలినేడి రామస్వామి, తాతా జయప్రకాశ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజు పాల్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించా రు. జాతీయ పతాకాలను ఎగురవేశారు.

● సత్తెనపల్లి రూరల్, జనవరి 26 : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, రూరల్ పోలీసు స్టేషన్, మండల పరిషత్, ఎంఈవో, వ్యవసాయ శాఖ, మార్కెట్ యార్డు తదితర కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని కంటెపూడి వద్ద గల నలందా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకలలో ప్రిన్సిపాల్స్ సీహెచ్ శ్రీనివాస కుమార్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల, జనవరి 26 : పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఏబీసీ పాఠశాలలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనవడు నరసింహం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అయ్యంగార్, ప్రిన్సిపాల్ రమాదేవి, శ్రీధర్‌కుమార్‌లు నరసింహంను సత్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కాశయ్య, ఎంపీపీ అల్లు సత్యవతి, ముడేల వెంకటేశ్వర రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో కెఎస్ చక్రవర్తి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వీరాంజనే యులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆళ్ల తీర్థరాజ్యలక్ష్మి, ఎంఈవో కార్యాలయంలో శ్రీనివాసరావు, జడ్పీ పాఠశాలలో ధనలక్ష్మి, స్కాలర్స్ విద్యాసంస్థలలో జి.శ్రీనివాసరెడ్డి, చైతన్య బాలకుటీర్‌లో పీజేఎస్ ధన్, వికాస్ హైస్కూల్ ఎం.వెంకట్రామయ్య, వివేకానంద స్కూల్‌లో రామకృష్ణ, విజయశ్రీ పబ్లిక్ స్కూల్‌లో ఎన్.నాగేశ్వరరావు, గౌతమ్ పబ్లిక్ స్కూల్‌లో భాస్కరరెడ్డి జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిడుగురాళ్ల టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాండురంగ శ్రీను, కొమ్మినేని రామచంద్రరావు, సయ్యద్ అమీర్‌అలి, వడ్డవల్లి సాంబశివరావు, పణితి రవి, కోట హరి, వల్లెపు రామకృష్ణ, మేకల సాంబశివరావు, గండికోట వెంకటేశ్వర్లు, నెక్కంటి శ్రీను, యరగాని వెంకట్, ముప్పాళ్ల సాంబయ్య తదితరులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.

● దాచేపల్లి, జనవరి 26: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవంలో భాగంగా గామాలపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ జంగా సురేష్, ఇతర ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

దాచేపల్లి మండలంలోని పొందుగలలో 1947లో నిర్మించుకున్న మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, విగ్రహాలు శిథిలావస్థకు చేరుకోగా గ్రామసర్పంచ్ ఎస్‌కె జరీనా ఇమామ్ హోలీ, రాసి సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ మేనేజర్ సుధీర్‌రెడ్డి, సోమేశ్వరరావులు విగ్రహాలకు పున:ప్రతిష్ఠ చేసి జెండా వందనం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి రత్నం తదితరులు సహకరించారు.

● ముప్పాళ్ళ జనవరి 26 : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను, గ్రామ సచివాలయాలలోనూ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.భవానీశంకర్, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ జయకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. వేడుకలలో ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి, ఎంఈఓ ఒంగోలు రాజు, డీటీ లక్ష్మీప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● బెల్లంకొండ, జనవరి 26 : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వ హించారు. బెల్లంకొండ జెడ్పీ పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం జెండా ను ఆవిష్కరించారు. అదే విధంగా టీడీపీ కార్యాలయంలో బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం, జనసేన కార్యాలయంలో జనసేన మండల అధ్యక్షురాలు రమాదేవి జెండాలను ఆవిష్కరించారు.

● అమరావతి, జనవరి 26 : గణతంత్ర వేడుకలను మండల పరిధి లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయశ్రీ, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నాగేంద్రతో పాటు పాఠశాలల్లో ప్రధానోపా ధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, బ్యాంక్‌లలో మేనేజర్లు జెండా ఆవిష్కరణ చేశారు.

● రాజుపాలెం, జనవరి 26 : మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను తహసీల్దార్ నళిని, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జనసేన పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, తోట నర్సయ్యలు జెండా ఎగురవేశారు.

● రెంటచింతల, జనవరి 26 : గణతంత్ర వేడుకలలో సాగరమాత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎలీషారాజ్ పాల్గొన్నారు. టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో ఎస్ఈ వేంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, మండల పరిషత్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గ్రామ పంచాయతీలు, సచివాలయాల్లో వేడుకలు జరిపారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చౌడేశ్వరీ, సర్పంచ్‌లు మండలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి, పేర్ల చౌడమ్మ, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● మాచవరం, జనవరి 26 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ వైద్యశాల, ఎంఇఓ కార్యాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్, జికె విద్యాసంస్థలు, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆయా కార్యాలయాల అధికారులు, పాఠశాలల హెచ్‌ఎంలు ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మీరెడ్డి, జడ్పీటీసీ శివయాదవ్, ఉప ఎంపీపీ చింతపల్లి నన్నేసైదా, వైసీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, ఎంపీడీవో వరప్రసాద్, ఈవోపీఆర్డీ వెంగళరావు, ఎస్ఐ సమీర్‌బాషా, జీకే విద్యాసంస్థల ప్రిన్సిపాల్ శ్యాంకుమార్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

● క్రోసూరు, జనవరి 26 : మండలంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. జాతీయ నాయకుల, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు జాతీయ జెండాను ఎగుర వేశారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మండలంలోని వివిధ కార్యాలయాల్లో, కళాశాలలు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగుర వేశారు.



మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బ్రహ్మారెడ్డి తదితరులు

● మాచర్ల, జనవరి 26: నేటి పాలకుల విధానాలతో మహనీయుల ఆశయాలకు తూట్లు పడుతున్నాయని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో ఆయన పాల్గొన్నారు. మహాత్మాగాంధీ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని యువత సమస్యలపై పోరాటం చేయాలన్నారు. కొమెర దుర్గారావు, వీరాస్వామి యాదవ్ పాల్గొన్నారు.

● నకరికల్లు, జనవరి 26 : గణతంత్ర వేడుకల సందర్భంగా పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఏ.బాలకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో కే.నగేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బీ.శ్రీనివాసరెడ్డి, హైస్కూల్‌లో హెచ్‌ఎం పీ.నగేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాములు నాయక్, ఏవో కే.దేవదాసు, ఏపీవో కే.రామకృష్ణ, వైసీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐలు బీ.ప్రసాదరావు, పీ.వెంకటేశ్వర్లు, వీ.కోటేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.

● గురజాలటౌన్, జనవరి 26: పట్టణ, మండల పరిధిలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోర్టు, రెవెన్యూ డివిజన్, మున్సిపల్, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్‌లతోపాటు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. మదర్సాలోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు.

● విజయపురిసౌత్, జనవరి 26: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర వేడుకలు జరిపారు. జాతీయ జెండాను హెచ్‌ఎం కాంతారావు ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ హెచ్‌ఎం హరినాథ్‌బాబా, సుబ్బారావు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

●అచ్చంపేట, జనవరి 26 : అచ్చంపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పద్మాదేవి జెండాను ఆవిష్కరించారు. మండలంలో ఉత్తమ సేవలు అందించిన వీఆర్‌వోలు సందెపోగు శేషయ్య (కేవీపాలెం), జీ.శ్రావణి(చల్లగరిగె)లను పూలమాలలతోను, శాలువాలతో సన్మానించారు. తహసీల్దార్ కార్యాలయ ఆపరేటర్ రవి కుమార్, మాదిపాడు వీఆర్‌ఏ ఎస్‌కే జిలానీని సన్మానించారు. మాదిపాడు, కేవీపాలెం వీఆర్‌వోలను సన్మానించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ భూక్యా రజినీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, వైసీపీ మండల అధ్యక్షుడు చిలుకా చంద్రయ్య, పలువురు ప్రజా నాయకులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు, జనవరి 26 : మండలంలోని పలు గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, ఎంపీడీవో నరసింహారావు, ఎస్ఐ వీ.వెంకటరావు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

● మాచర్ల, జనవరి 26: పట్టణంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్ తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, పోలూరి నరసింహారావు, తహసీల్దార్ మహ్మ ద్ హుస్సేన్, మెట్టు గోవిందరెడ్డి, చినలాలుసాహెబ్ పాల్గొన్నారు.

అలాగే కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపరింటెండెంట్ ఉదయభాను జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, సెక్రటరీ పఠాన్ నాగూర్ వలి, పందిరి నరసింహారావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బూడిద మంగమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాసరావు, జడ్పీటీసీ మల్లుస్వామి, సైదులు, ఎంపీడీవో సరోజినిదేవి, ఉప ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, ఎంఈవో నాగయ్య, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఓటరు వెరిఫికేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి : కన్నా

సత్తెనపల్లి, జనవరి 26 : పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో శుక్రవారం ముప్పాళ్ళ సత్తెనపల్లి మండలాల క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు ఓటరు వెరిఫికేషన్, బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ, కుటుంబ సాధికార సారథులు చేయాల్సిన అంశాల పై టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన శిక్షకులు శిక్షణ ఇచ్చారు. కన్నా మాట్లాడుతూ ప్రతి ఒక్క క్లస్టర్ బూత్, యూనిట్ ఇన్‌చార్జ్ ఓటరు వెరిఫికేషన్ పై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు తాతా జయ ప్రకాష్ నారాయణ, నాయకులు ఎలినేడి రామస్వామి, ఔట శ్రీను, కటకం రామకృష్ణ, బత్తుల నాగేశ్వరరావు, ఆళ్ళ అమరేశ్వరరావు, భీమినేని వందనాదేవి, సుధాకరరెడ్డి, గొర్రెపాటి సుశీల, ఆళ్ళ సాంబయ్య, కొనికినేని సత్యనారాయణ, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ మండలాలకు చెందిన క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

### కన్నాకు సన్మానం

సత్తెనపల్లి, జనవరి 26 : సత్తెనపల్లి నియోజక వర్గంలోని వివిధ రాష్ట్ర స్థాయి పదవులు పొందిన టీడీపీ ఎస్సీ, బీసీ సెల్ నేతలు శుక్రవారం పట్టణంలోని రఘు రామ్ నగర్‌లో గల టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో కన్నా లక్ష్మీనారాయణ ను కలసి బొకేలు అందించి శాలువాలతో సన్మానం చేశారు.

### రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలి

రాజుపాలెం, జనవరి 26 : రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలంటే రాను న్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఇనిమెట్లలో శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, రాష్ట్ర నాయకులు కొండ్రకుంట రంగారావు, జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, పార్లమెంటు కమిటీ నాయకులు అంకాళ్ల ప్రభుదాసు, పచ్చ జవహర్, గడేషు వెంకట్రావు షేక్ పెద్ద సైదా తదితరులు ఉన్నారు.

## పురస్కారం అందుకున్న ఆర్డీవో, పలువురు అధికారులు

సత్తెనపల్లి రూరల్, జనవరి 26 : గణతంత్ర వేడుకల సందర్భంగా శుక్రవారం నరసరావుపేటలో జరిగిన వేడుకలలో ఆర్డీవో రాజకుమారి, సత్తెనపల్లి పురపాలక సంఘంలో కమిషనర్ షేక్ షమ్మీ, తహసీల్దార్ ఆర్ సురేష్ నాయక్‌లు శుక్రవారం కలెక్టర్ ఎల్.శివశంకర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. వారిని అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

● అమరావతి, జనవరి 26: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని అమరావతి ఎస్‌హెచ్‌ఓ ఏవి బ్రహ్మంకు కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డిలు నరసరావుపేటలో జరిగిన వేడుకలలో ప్రశంసాపత్రం అందజేశారు. సీఐ బ్రహ్మంకు ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

విజయపురిసౌత్, జనవరి 26: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ జేఈ బాబుమియా ఉత్తమ సేవా అధికారిగా ఎంపికయ్యారు. గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఎస్ఈ వరలక్ష్మి, ఈఈ శ్రీహరి, ఉద్యోగులు బాబుమియాను అభినందించారు.

● రెంటచింతల, జనవరి 26 : ఏపీట్రాన్స్‌కోలో ఏఈగా పని చేస్తున్న శౌంరిరెడ్డి హైమావతి శుక్రవారం ఏపీసీపీడీసీఎల్ సీఎండీ సంతోష్‌రావు నుంచి ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. అలాగే పంచాయతీరాజ్ ఇన్‌చార్జి డీఈగా పనిచేస్తున్న పాశం శ్రీనివాసరెడ్డి, గోలి గ్రామ వీఆర్వో పాశం నాసరరెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ బీఎల్వో అవార్డునందుకున్నారు. ఎమ్మెల్యే పీఆర్కే, జడ్పీ వైస్ చైర్మన్ ఎస్.నర్శిరెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ ఉమ ఫోన్‌లో అభినందించారు.

● దుర్గి, జనవరి 26 : అడిగొప్పులలో ఉన్న నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆల య ఈవో నరసింహబాబు కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు. అలాగే స్థానిక నాగార్జున శిల్ప కళాకేంద్రం శిల్పి చెన్నుపాటి శ్రీనివాసరావు కూడా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు.

● మాచవరం, జనవరి 26 : మాచవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారి ప్రసాదరావుకు ఉత్తమ అవార్డు లభించింది. నరసరావుపేటలో కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా ప్రసాద్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు రావడానికి తమవంతు సహాయ సహకారాలు అందించిన సీనియర్ వైద్యులు చక్రవర్తి, డాక్టర్ అన్వేష్, డాక్టర్ నస్రీన్, మండల ప్రజాప్రతినిధులకు, మండల స్థాయి అధికారులకు, పిహెచ్‌సి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

● నకరికల్లు, జనవరి 26 : ఉద్యోగంలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు గణతంత్ర వేడుకల్లో పురస్కారాలు అందుకున్నారు. నకరికల్లు మండలం చల్లగుండ్ల పంచా యతీ కార్యదర్శి కొమ్మువరపు అప్పారావు, నకరికల్లు సచివాలయ డిజిటల్ అసి స్టెంట్ పడాల శాంతి, చీమలమర్రి వెటర్నరీ అసిస్టెంట్ చిమటా తిరుపతయ్య, కుంకల గుంట సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ పులి సాయి వెంకట్ పురస్కారాలు అందుకున్నారు. పోలీసు శాఖలో నకరికల్లు ఎస్ఐ ఏ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కే.సుందరరావు, కానిస్టేబుల్ ఎస్.పార్థసారథి ఉన్నారు.

● వెల్దుర్తి, జనవరి 26: మండల పరిధిలోని పట్లవీడు గ్రామ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న గొడుగు సైదారావు ఉత్తమ ఏఎల్‌ఎంగా ఎంపికయ్యారు. గుంటూరులోని విద్యుత్‌శాఖ ప్రధాన కార్యాలయంలో ఎస్ఈ ఆవుల వెంకటమురళీకృష్ణ యాదవ్, ఏఎస్‌ఏవో రామిరెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సైదారావుకు నారాయణరెడ్డి, నాగేశ్వరరావు, లచ్చయ్య, అంజి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, అయ్యప్పరెడ్డి అభినందనలు తెలిపారు.

● మాచవరం, జనవరి 26: మాచవరం ఎస్ఐ సమీర్‌భాషకు ఉత్తమ ఎస్ఐగా అవార్డు లభించింది. నరసరావుపేటలో వేడుకలలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఎస్ఐకు డీఎస్పీ పళ్లంరాజు, సీఐలు, ఎస్ఐలు, మాచవరం స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

● బెల్లంకొండ, జనవరి 26 : మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో పశు వైద్య శాఖ లైఫ్ స్టాల్ అసిస్టెంట్ పీ ఐతమ్‌రాజుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పశు వైద్యశాఖ జేడీ కాంతారావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఐతమ్ రాజుకు ప్రశంసా పత్రం రావటంపై బెల్లంకొండ ప్రజలు సత్తెనపల్లి తిరుపతయ్య, శ్రీనివాసరావు, గొందిలో గురవయ్య, తెల్లమేకల నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, విశ్రాంత మరియదాను, మల్లిఖార్జునరావు, రాములు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

● గురజాలటౌన్, జనవరి 26: గురజాల డీఎస్పీ పల్లపురాజు ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. ఈ మేరకు నరసరావుపేటలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ శివశంకర్ నుంచి అవార్డును అందుకున్నారు.

### కమిషనర్‌ల బదిలీ

పిడుగురాళ్ల, జనవరి 26: పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎ వెంకటేశ్వర్లు నెల్లూరు జిల్లా గూడూరుకు బదిలీ కాగా, మాచర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్ పిడుగురాళ్ల కమిషనర్‌గా బదిలీ అయ్యారు. మాచర్ల కమిషనర్‌గా నంద్యాల కమిషనర్‌గా పనిచేస్తున్న డీ.వెంకటదాస్‌ను నియమించారు. దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్‌గా నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి బి.నాగేశ్వరరావు బదిలీపై రాగా, ఇక్కడ పనిచేసిన ఇన్‌చార్జ్ కమిషనర్ డిఇ సత్యనారాయణను పిడుగురాళ్ల మున్సిపల్ డీఇగా పనిచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.







# పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

## నరసరావుపేట కమిషనర్‌గా నిరంజన్‌రెడ్డి

● నాలుగున్నరేళ్లలో ఏడో కమిషనర్



నిరంజన్‌రెడ్డి

నరసరావుపేట, జనవరి 26: రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ముగ్గురు మునిసిపల్ కమిషనర్లను బదలీచేశారు. ఈ మేరకు మునిసిపల్ ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. నరసరావుపేట, మాచర్ల, దాచేపల్లి మునిసిపాల్టీలకు కొత్త కమిషనర్లు నియమితులయ్యారు. నరసరావుపేట మునిసిపల్ కమిషనర్‌గా పీ నిరంజన్‌రెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం రాంమోహనరావు నందిగామ మునిసిపల్ కమిషనర్‌గా బదలీఅయ్యారు. గత జూన్‌లో రాంమోహనరావు ఇక్కడకి కమిషనర్‌గా వచ్చారు. ఎన్నికల నిబంధనలు వర్తించనప్పటికీ రాంమోహన్ బదలీ వెనుక అధికార పార్టీ నేతల పాత్ర ఉందన్న ప్రచారం జరుగుతోంది. నాలుగున్నరేళ్ల వ్యవధిలో నరసరావుపేట నుంచి అరుగురు కమీషనర్‌లు బదలీ అయ్యారు. ఒక్క కమీషనర్ ఇక్కడ పట్టుమని ఏడాది కూడా పనిచేయకపోవడానికి అధికార పార్టీ నేతల వత్తిడిలే కారణమన్న విమర్శలున్నాయి. ఏడవ కమిషనర్‌గా పీ నిరంజన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ స్థాయిలో రాష్ట్రంలోనే బదలీలు ఎక్కడా జరగకపోవడం గమనార్హం.

## చంద్రబాబును కలసిన మాజీ ఎమ్మెల్యే జీవీ

వినుకొండ, జనవరి 26: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో శుక్రవారం కలిశారు. పల్నాడు జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను చంద్రబాబు దృష్టికి జీవీ తీసుకెళ్ళారు. జిల్లాలో వైసీపీ నుంచి టీడీపీలోకి జరుగుతున్న చేరికలు, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తన పదవికి, వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన తరువాత జిల్లాలో జరుగుతున్న పరిణామాలను చంద్రబాబుకు వివరించారు. వినుకొండకు చెందిన ఒక ముఖ్యనేత అనుచరులతో భారీఎత్తున త్వరలో టీడీపీలోకి చేరబోతున్నట్లు చంద్రబాబు తెలియజేశారు.

## ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపికైన అధికారులు



ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకుంటున్న సీఐ సాంబశివరావు

వినుకొండటౌన్, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వినుకొండలో వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపికయ్యారు. వారిలో మున్సిపల్ కమిషనర్ పి.వెంకయ్య, మున్సిపల్ రెవెన్యూ మేనేజర్ కె.శ్రీనివాసరావు, వినుకొండ పట్టణ సీఐ సాంబశివరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సయ్యద్ హుస్సేన్, ఫైర్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి నబీరసూల్, సబ్ జైలు వార్డెన్ జి.సుధాకర్‌లకు సేవా పురస్కారాలకు ఎంపికై కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

● ఈపూరు: ఉత్తమ తహసీల్దారు ఏవీ సుధాకర్‌కు జిల్లా కలెక్టర్ శివశంకర్ అవార్డును, ప్రశంసాపత్రాన్ని శుక్రవారం అందజేశారు.

● శావల్యాపురం: ఎంపీడీవో కార్యాలయ ఏవో వాణి, శావల్యాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ సంపెంగల గాంధీబాబు, పల్నాడు జిల్లా శ్రీనిధి ఏజీఎం రంతు చిన్నబుల్లెయ్యల సేవలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

● నూజెండ్ల: నూజెండ్ల మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న ఎల్.ఎలీషా, మండలంలోని ముప్పరాజువారిపాలెం పంచాయతీ కార్యదర్శి ఎస్‌కే రబ్బానీని ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్నారు.

● నరసరావుపేట లీగల్: నరసరావుపేట మొదటి, రెండో పట్టణ పోలీసు స్టేషన్ల స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా సేవలు అందిస్తున్న సయ్యద్ రహ్మాన్‌కు శుక్రవారం జిల్లా ఎస్పీ వై రవిశంకరరెడ్డి ప్రశంశాపత్రాన్ని అందజేశారు.

● బొల్లాపల్లి: ఉద్యాన శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న షేక్ నబీ రసుల్లా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు.

## 33 మద్యం సీసాలు స్వాధీనం

నరసరావుపేట లీగల్, జనవరి 26: నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం 33 అక్రమంగా నిల్వచేసిన మద్యం సీసాలను వేర్వేరు వ్యక్తుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్టు నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార తెలిపారు. పట్టణానికి చెందిన షేక్ రబ్బానీ వద్ద నుంచి 16, మండలంలోని గురవాయపాలెంకు చెందిన పూనాటి నాగవర్దని నుంచి ఏడు, గోనెపూడికి చెందిన నూతల వెంకయ్య వద్ద నుంచి పది, మొత్తం 33 అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నామని, కోర్టులో ప్రవేశ పెట్టనున్నట్టు ఆమె తెలిపారు.

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
11th ANNIVERSARY
వాగ్దేవి డిగ్రీ కాలేజి
నరసరావుపేట
Naac B+ Grade తో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాశాల మరియు TCS సాఫ్‌వేర్ కంపెనీ ఆథరైజ్డ్ ట్రైనింగ్ సెంటర్ కలిగిన ఏకైక కాలేజి
ఉన్నత విద్యారంగంలో 11 సం॥లుగా నాగార్జున యూనివర్శిటి స్థాయిలో అత్యుత్తమ విద్యను అందిస్తూ... క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఎందరో విద్యార్థిని, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కళాశాలను విజయపథంలో నడిపిస్తున్న యాజమాన్యానికి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థిని, విద్యార్థులకు
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ....
వార్షికోత్సవ వేడుకలకు విచ్చేయుచున్న ముఖ్యఅతిథులకు, ఆహ్వానితులకు మా హృదయపూర్వక స్వాగతం - సుస్వాగతం
కనక మహాలక్ష్మి ట్రేడర్స్
ప్రొ॥ గాదంశెట్టి రాంబాబు
కొత్తూరి శ్రీనివాసరావు
నరసరావుపేట
వీరాంజనేయ విజిటబుల్ ట్రేడర్స్
ప్రొ॥ పరుచూరి సాంబశివరావు
పరుచూరి వెంకటకృష్ణారావు
ఎల్.బి. మార్కెట్, నరసరావుపేట

## ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జీవీ ఆంజనేయులు, డాక్టర్ అరవిందబాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితరులు

నరసరావుపేట, జనవరి 26 : పట్టణం, గ్రామాలలో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాఘవేంద్ర, రామచంద్రరాజు, ఎస్‌కే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి, మార్కెట్ యార్డు, బస్టాండ్, మునిసిపల్ కార్యాలయం, కోట సెంటర్‌లలో జాతీయ పతాకాలను అవిష్కరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. డ్వామా పీడీ కార్యాలయంలో పీడీ జోసెఫ్ కుమార్ జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.

● టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

● నరసరావుపేట జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎన్ కళాశాలలో చైర్మన్ కపలవాయి విజయకుమార్, కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల విద్యాసంస్థల్లో చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.

● నరసరావుపేట రూరల్: నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ కేవీఎస్ ప్రసాద్, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్‌వీ రమణనాయక్, నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ డీఎస్పీ జగదీష్, సీఐ మలికార్జునరావు, ఎస్ఐలు రోశయ్య, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు. నరసరావుపేట మండలం కొండకావూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నరసరావుపేట బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రతినిధులు విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసినట్లు హెచ్ఎం అనూరాధ, ఉపాధ్యాయులు మాధవి తెలిపారు.



మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, టీడీపీ కార్యాలయంలో పాల్గొన్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

● యడ్లపాడు: ప్రపంచంలోని రాజ్యాంగాలన్నింటి కన్నా భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని తహసీల్దార్ కుటుంబరావు అన్నారు. తహసీల్దార్ కుటుంబరావు, ఎంపీపీ ఝాన్సీదయాసాగర్, ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్, ఎంఈవో నాగరత్నంలు తమ కార్యాలయాలలో జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో డీటీ శ్యామల, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో మాజీ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ పోపూరి గంగయ్యచౌదరి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్ద సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంకారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాధ్యూబాబు, స్థానిక జడ్పీ పాఠశాలలో హెచ్ఎం సుభానీ, జెండాలను ఎగురవేశారు. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. రొంపిచర్లకు చెందిన షణ్ముకాండ జడ్పీ పాఠశాల అభివృద్ధికి రూ.5వేలు విరాళం అందజేశారు.

● నరసరావుపేట లీగల్: జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాగా న్యాయస్థాన భవనాల ఆవరణలో 13వ అదనపు జిల్లా కోర్టు ఎదుట అదనపు జిల్లా న్యాయమూర్తి, 13వ అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి పీఎస్‌వీ సూర్యనారాయణమూర్తి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట న్యాయాధికారి ప్రవలిక, న్యాయవాద సంఘ కార్యాలయం ఎదుట న్యాయవాద సంఘ అధ్యక్షుడు మేదరమెట్ల నాగేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో న్యాయాధికారి శోభారాణి, న్యాయవాదులు అబ్బూరి ఏడుకొండలు, అమూల్య పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. కాగా డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కేవీ మహేష్, మొదటి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఆవరణలో సీఐ కృష్ణారెడ్డి, రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో సీఐ భాస్కర్, సబ్ జైలు ఆవరణలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరస్వామి, రైల్వే పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సుబ్బారావు, లింగంగుంట్లలోని ప్రభుత్వ వైద్యశాలలోని సూపరింటెండెంట్ డాక్టర్ మంత్రు నాయక్, ఎంసీహెచ్ ఆవరణలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ కార్యాలయం ఎదుట ఇన్‌చార్జ్ ఫైర్ అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో సీఐ నయనతారలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

● రొంపిచర్ల, జనవరి 26: మండలంలోని విప్పర్లలోని వల్లభేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వామివారికి త్రివర్ణ పతాకంతో అలంకరణ చేశారు. అర్చకులు చందలూరి పరమేశ్వరరావు స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజలు, అమ్మవారికి లలిత సహస్రనామ కుంకుమార్చనలు చేశారు.

● వినుకొండ: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వైసీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ రజాక్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.

● పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు టీడీపీ కార్యాలయంలో విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారతరాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులు, బాధ్యతల గురించి తెలియజేశారు. విఠంరాజుపల్లిలోని సెయింట్ ఆన్స్ బధిరుల పాఠశాలలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

● స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఎం.మహతి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయచౌదరి పాల్గొని మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని మహాత్మాజ్యోతి రావుపూలే గురుకుల పాఠశాల ఆవరణలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

● నూజెండ్ల: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వీరభద్రాచారి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జే మధుబాబు, నూజెండ్ల జెడ్పీ పాఠశాలలో హెచ్ఎం వీ శ్రీనివాసరావులు, పాతనాగిరెడ్డిపల్లి జెడ్పీ పాఠశాల హెచ్ఎం వై శ్రీనివాసరావు, అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పాఠశాలల్లో అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ఎం జయ రామిరెడ్డి, జడ్పీటీసీ జెడ్డా సుబ్బులు, రామయ్య, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షుడు దూలం మునిరెడ్డి, నూజెండ్ల సర్పంచ్ వీర్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

● శావల్యాపురం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పేరు మీన సీతారామయ్య, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ వేముల వెంకటనాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాధాకృష్ణన్, ఎంఆర్సీలో ఎంఈవో సాంబశివరావు, రైల్వేస్టేషన్‌లో సూపరింటెండ్ మధుబాబు జాతీయ జండాను ఎగురవేశారు. ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఈపూరు మార్కెట్‌యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు వాసవి క్లబ్ వైభవ్ ఆధ్వర్యంలో పేరం వేణు అధ్యక్షతన చెంచు కాలనీ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేసి వెల్లటూరు సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేరం వేణు క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.

● చిలకలూరిపేట: మునిసిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ సీహెచ్ గోవిందరావు, పారిశుధ్య విభాగంలో విశిష్ట సేవలు అందించిన వారిని సన్మానించారు. మండలంలోని మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ధనలక్ష్మి గ్రూపు సంస్థల డైరెక్టర్ ఎం లింగయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు. ప్రిన్సిపాల్ ఎన్.నరసింహారావు పాల్గొన్నారు.

● స్థానిక సాధినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో డెర్మటాలజిస్టు డాక్టర్ ఈదర శ్వేత జాతీయ జెండా ఎగుర వేశారు. స్కూల్ డైరెక్టర్ జీ ప్రభాకరరెడ్డి, పంగులూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

● జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు తోట రాజా రమేష్ జాతీయ జెండా ఎగుర వేశారు. రోటరీ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ క్లబ్ అధ్యక్షులు కాపు వెంకటరావు జాతీయ జెండా ఎగుర వేశారు. చైతన్య లిటిల్స్ స్కూల్‌లో స్కూల్ నిర్వాహకులు ఈదర వెంకట గిరీష్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మద్ది నగర్‌లో ఉన్న మదర్సా జీనతుల్ ఖురాన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో సంస్థ అధ్యక్షుడు పఠాన్ ఖలీద్‌ఖాన్ జాతీయ జెండా ఎగుర వేశారు. మండలంలోని పసుమర్రులో జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం వై హనుమంతరావు జాతీయ జెండా ఎగురవేశారు. వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు పాటల పోటీల్లో విజేతలైన వారిని బహుమతులు అందజేశారు.

● చిలకలూరిపేట అర్బన్: భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26వ తేదీని దేశ ప్రజలు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటారని పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమద్ ఖాన్ అధ్యక్షతన జెండా వందన కార్యక్రమం నిర్వహించారు.

● నాదెండ్ల: మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన జెండా ఆవిష్కరణలో ఎంపీపీ తలతోటి రాణి, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, జెడ్పీటీసీ మస్తాన్‌రావు, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, ఎంఈవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా షైనంపాడులోని నైస్ అనాథ పాఠశాలలో సాహితీ వేత్త చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, న్యాయవాది ఆరోగ్యంచౌదరి, కే రామారావు తదితరులు జెండా ఎగురవేశారు.



కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జడ్జి మహతి, వినుకొండలో పిరమిడ్ ఆకారంలో విద్యార్థుల విన్యాసాలు



క్షత గాత్రులను పరామర్శిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

## క్షతగాత్రులకు మాజీమంత్రి ప్రత్తిపాటి పరామర్శ

చిలకలూరిపేట అర్బన్, జనవరి 26: మండలంలోని లింగంగుంట్ల వద్ద ఆటోను బస్సు ఢీకొన్న సంఘటనలో గాయపడిన ప్రమాద బాధితులను మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. శుక్రవారం చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ప్రత్తిపాటి కోరారు. లింగంగుంట్ల వద్ద జరిగిన ఈ సంఘటనలో ముగ్గురు మరణించగా 13మంది గాయాలపాలయ్యారు. చిలకలూరిపేట మండలం వేలూరు నుంచి నాదెండ్ల మండలం అప్పాపురం మిర్చి కోతలకు ఆటోలో వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది.

## చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల దశ, దిశ మారుతుంది: ప్రత్తిపాటి

నాదెండ్ల, జనవరి 26: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఐతేనే రాష్ట్ర ప్రజల దశ, దిశ మారుతుందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్లలో శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే టీడీపీ, జనసేన మధ్య వైసీపీ చిచ్చుపెట్టాలని ప్రయత్నిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్-6 పథకాలు అమల్లోకి వస్తాయన్నారు. ఎన్నికలకు రెండు నెలల ముందే ఓటమిని అంగీకరించిన సీఎంగా జగన్ రాష్ట్ర చరిత్రలో మిగిలి పోతారన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవన నిర్మాణానికి విరాళం అందజేత



తహసీల్దార్‌కు చెక్కును అందిస్తున్న లక్ష్మీనారాయణ

నాదెండ్ల, జనవరి 26: మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెంలోని పీవీసీ ఆయుర్వేద హాస్పటల్ అధినేత డాక్టర్ పూనాటి లక్ష్మీనారాయణ రూ.2,01,116లను భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణానికి విరాళంగా చెక్కును తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావుకు అందజేశారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

## నమ్మకం కోల్పోయిన జగన్: మాజీ మంత్రి ప్రత్తిపాటి



పార్టీలో చేరిన వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 26: ముఖ్యమంత్రి జగన్ ప్రజలతో పాటు సొంత పార్టీ నాయకుల్లో పూర్తిగా నమ్మకం కోల్పోయారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్ చెబుతున్న అబద్ధాలు నమ్మలేక తిరిగి అధికారంలోకి వస్తామని ఏ కోశాన నమ్మకం లేక వైసీపీ నుంచి భారీ స్థాయిలో వలసలు కొనసాగుతున్నాయన్నారు. నియోజక వర్గ స్థాయి నాయకులు, సిట్టింగ్‌లు, ఇన్‌చార్జ్‌లు పార్టీ మారుతున్నారంటే టిక్కెట్లు కోసం అనుకోవచ్చు. కింది స్థాయి నేతలు కూడా జగన్ అంటే ఎందుకు హడలి పోతున్నారో ఇకనైనా ఆత్మ విమర్శ చేసుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. పట్టణంలోని 35వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. కుమార్ నాయక్, చిన్నా నాయక్, దుర్గా ప్రసాదు నాయక్, శివ బాలాజీ నాయక్, బాలూ నాయక్, తావుర్య నాయక్ తదితరులు వైకాపాను వీడి టీడీపీలో చేరారు. వారందరికీ ప్రత్తిపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.



గోనుగుంట్ల కోటేశ్వరరావు జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేస్తున్న జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, తదితరులు

## ఘనంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు జన్మదినం

నరసరావుపేట టౌన్, జనవరి 26: రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నేత గోనుగుంట్ల కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం నసరావుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రావిపాడు రోడ్డులోని ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన గోనుగుంట్ల కోటేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథులుగా టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు హాజరై 60 కిలోల భారీ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదల వాడ అరవిందబాబు, సత్తెనపల్లి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కడియాల రమేష్‌బాబు, తిరుమల ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ, వేములపల్లి నరసయ్య, కొట్టా కిరణ్‌కుమార్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, నాగౌతు శౌరయ్య, టీడీపీ విభిన్నప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట ఆంథోని సునీల్‌కుమార్, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, పొనుగోటి శ్రీనివాసరావు, ఇన్నమూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ఓపీఎస్‌కు సానుకూల పార్టీలకే మద్దతు: యూటీఎఫ్

వినుకొండటౌన్, జనవరి 26: పాత పెన్షన్ విధానానికి సానుకూలంగా ఉన్న రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, రవిబాబులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేదీన జరిగే రాజమండ్రిలో జరిగే సభలో ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

హార్దిక శుభాకాంక్షలు



పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. శివశంకర్ IAS గారి చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారం అవార్డు స్వీకరిస్తున్న వినుకొండ మున్సిపల్ మేనేజర్ శ్రీ కోమటినేని శ్రీనివాసరావు గారు
వినుకొండ పురపాలక సంఘం నందు ఉత్తమ సేవలు అందించినందుకుగాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మా ఆత్మీయ మిత్రులు, వినుకొండ పురపాలక సంఘం మేనేజర్ శ్రీ కోమటినేని శ్రీనివాసరావు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

| | |
|---|---|
| కొర్లపాటి శ్రీనివాసరావు<br>మాజీ సర్పంచ్, కుంకలగుంట | నలబోతు రాధాకృష్ణ<br>Rtd. ప్రిన్సిపాల్, కె.ఆర్.జూనియర్ కాలేజ్, నరసరావుపేట |
| దేవళ్ళ వెంకటేశ్వరరావు<br>Rtd. MPDO, నరసరావుపేట | జంజనం వెంకటేశ్వర్లు<br>Rtd. MPDO, నరసరావుపేట |
| పాటిమళ్ళ సుబ్బారావు<br>Rtd. E.O (PR), నరసరావుపేట | యర్రంశెట్టి ధనుంజయరావు<br>Rtd. A.E.(PR), నరసరావుపేట |
| మేడా వెంకట పుల్లారావు<br>సూపరింటెండెంట్, N.S.P లింగంగుంట్ల, నరసరావుపేట | అప్పల వెంకటేశ్వర్లు<br>రిటైర్డ్ పంచాయితీ కార్యదర్శి, నరసరావుపేట |
| గనిపినేని రాఘవయ్య<br>పంచాయితీ కార్యదర్శి, సాతులూరు | అరిపిరాల చంద్రమౌళి<br>Rtd. E.O (PR), నరసరావుపేట |
| అబ్బూరి సుబ్బారావు<br>పంచాయితీ కార్యదర్శి, అచ్చంపేట | కొల్లి విష్ణువర్ధనరావు<br>పంచాయితీ కార్యదర్శి, మేరికపూడి |
| గుర్లపల్లి శ్రీనివాసరావు<br>పంచాయితీ కార్యదర్శి, మాదల | తండా జానీబాషా<br>పంచాయితీ బిల్ కలెక్టర్, జాలకల్లు |